



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

రంగారెడ్డి
వికారాబాద్
మేడ్చల్

సోమవారం 28 జూలై 2025 పేజీలు 10


## వరుణ యాగంలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



గండిపేట్ మేజర్ న్యూస్ ( జులై 27)బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని గంధం గూడా పరిసర ప్రాంత కాలనీవాసులు సకాలంలో వర్షాలు కురిసి ప్రజలకు నీటి కష్టాలు తీరాలనే సంకల్పంతో ఆదివారం కట్ట మైసమ్మ దేవాలయ ప్రాంగణంలో వరుణ హోమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పాల్గొని కాలనీవాసులను అభినందించారు. అనంతరం వరుణ యాగ నిర్వాహకులు మాట్లాడుతూ మిగతా 2లో

తాండూరు కాగ్నా నది బ్రిడ్జి సంఘటనలో

## సమగ్ర విచారణ జరిపిస్తాం

- గత ప్రభుత్వ హయాంలో నాసిరకంగా పనులు చేశారు.
- ఇందులో భాగంగానే కాగ్నా నది బ్రిడ్జి నిర్మాణంలో పెద్ద రంధ్రం ఏర్పడింది.
- గత పాలకులు కమిషన్ పై శ్రద్ధ పెట్టారు,అభివృద్ధిపై పెట్టలేదు.
- తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

3 లో



కవులు కళాకారులకు రచయితలకు

# తెలంగాణ ప్రాంతం పుట్టినిల్లు






వికారాబాద్ మేజర్‌న్యూస్ (జులై 27): వికారాబాద్ పట్టణంలోని ఆర్యవైశ్య భవన్‌లో అనంత సాహిత్య సాంస్కృతిక వేదిక ఆద్వర్యంలో జరిగిన దాశరథి, సినారె

### - స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్

జయంతి వేడుకలలో ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి, వికారాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్పీకర్ ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ.... తెలంగాణ ప్రాంతం కవులు, కళాకారులకు, రచయితలకు పుట్టినిల్లు సామాజిక అంశాలైన, జీవన చిత్రాలైన, విప్లవ గీతాలైన స్పందించే సృజానాత్మకమైన మనసు మన తెలంగాణ ప్రజలది ఆ కోవలోనే సాహితి రంగంలో తెలంగాణకు రెండు కళ్ళ లాంటి వారు దాశరధి క్రిష్ణమాచార్యులు, సింగిరెడ్డి నారాయణ రెడ్డి అని అన్నారు. కవి, రచయిత దాశరధి గారిది ప్రజా సమస్యలపై, నిరంకుశంపై తిరుగుబాటు దోరణి, ప్రజలను చైతన్యవంతం చేసే పద బాణాలతో రచనలు చేశారు. నా తెలంగాణ కోటి రతనాల వీణ అంటూ ప్రపంచానికి తెలంగాణ గొప్పతనాన్ని ఎలుగెత్తి చాటి తెలంగాణ ఉద్యమానికి ప్రేరణగా నిలిచారు. అటుపిమ్మట సినీ గేయ రచయితగా ఎన్నో ఆణిముత్యాలను రచించి ప్రసిద్ధి చెందారు. మిగతా 3లో

## గ్రామ పాలన అధికారి లైసెన్స్‌డ్ సర్వేయర్ పరీక్ష సెంటర్ తనిఖీ

### - జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (జులై 27): గ్రామ పాలన అధికారులు, లైసెన్స్ సర్వేయర్ల నియామకం కోసం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న పరీక్షా సెంటర్ ను కలెక్టర్ తనిఖీ చేశారు. మిగతా 3లో

## ముష్కిన్ చెరువును కాపాడుకుందాం...



మణికొండ, మేజర్ న్యూస్ (జూలై 27): ముష్కిన్ చెరువును కాపాడుకుందాం అని సీతారాం దూళిపాల అన్నారు. మణికొండ మున్సిపల్ లోని ఆదివారం బిఆర్ఎస్ పార్టీ ఆద్వర్యంలో మున్సిపల్ అధ్యక్షులు సీతారాం దూళిపాళ నాయకులతో కలిసి ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం పుప్పాల గూడలోని ముష్కిన్ చెరువును సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో బాల్కాపూర్ నాలా నుండి భగిరధ చెరువు నుండి వచ్చే వరద నీరు ముష్కిన్ చెరువులోకి చేరేవని కాల క్రమేణ ఔటర్ రింగ్ రోడ్డు ఇరువైపులా బహుళ అంతస్తులు రావడంతో మిగతా 2లో

## గ్రామాలలోని ప్రజలకు నాణ్యమైన వైద్యాన్ని అందించాలి

ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, ఎమ్మెల్యే కాలే యాదయ్య



శంకర్పల్లి మేజర్ న్యూస్ (జూలై 27) శంకర్పల్లి మండలంలోని గ్రామాలలోని ప్రజలకు నాణ్యమైన వైద్యాన్ని అందించాలని ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, మాజీమంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, ఎమ్మెల్యే కాలే యాదయ్యలు అన్నారు. ఆదివారం రోజున శంకర్పల్లి పట్టణ కేంద్రంలో నూతనంగా ఏర్పాటుచేసిన ప్రాణః ఆసుపత్రిని వారు ప్రారంభించారు. మిగతా 2లో

## పేద విద్యార్థులకు అండగా నిలిచి సేవా భావాన్ని పెంపొందించుకోవాలి



ఆమనగల్లు మేజర్ న్యూస్ (జూలై 27) పేద విద్యార్థులకు అండగా నిలిచి సేవా భావాన్ని పెం పొం దిం చుకోవాలని బిఆర్ఎస్ పార్టీ జిల్లా మైనార్టీ నాయకుడు సయ్యద్ ఖలీల్ అన్నారు. ఆదివారం ఆమనగల్లు పట్టణంలోని మదర్స పాఠశాల ఆధ్వర్యంలో తలకొండపల్లి మండలంలోని ఖానాపూర్ గ్రామ సమీపంలో ఉన్న జామియా ఇస్లామియా దారుల్ ఉలుం కైసర్ మదర్సా పాఠశాల విద్యార్థులకు ఖలీల్ ఆధ్వర్యంలో మదర్సా ప్రిన్సిపాల్ మౌలానా అబ్దుల్ కరీం షా ఖాద్రి, స్థానిక మైనార్టీ నాయకులతో కలిసి దుప్పట్లు పంపిణీ కార్యక్రమం చేపట్టినట్లు ఆయన అన్నారు. ఈ సందర్భంగా సయ్యద్ ఖలీల్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మహనీయుల బాటలో నడుస్తు వారికి ఆదర్శంగా నిలవాలని అదే సమయంలో పేద విద్యార్థులకు అండగా నిలిచి సేవా భావాన్ని పెంపొందించుకోవాలని ఆయన తెలిపారు, వర్షాకాలంను దృష్టిలో ఉంచుకొని విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ కార్యక్రమం చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు, ప్రతి ఒక్కరూ పేదవిద్యార్థుల సంక్షేమం కోసం పాటుపడి వారికి అవసరమైన సహాయాన్ని అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ నాయకులు మహబూబ్,ఫారూఖ్, రఫీ, హనీఫ్,నిజాముద్దీన్ బాబా, అబ్బు,కలీమ్, అప్సర్, అజీమ్,హాఫిజ్,అఫ్రోజ్, హైమద్,ముస్తఫా, ఇర్ఫాన్,షోయేబ్, సోహెల్,మేరాజ్,తదితరులు పాల్గొన్నారు.

## 124వ ఎపిసోడు మన్ కీ బాత్ కార్యక్రమాన్ని వీక్షించిన పలువురు నేతలు



బాలాపూర్ మేజర్ న్యూస్(జులై 27): మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు పసునూరి బిక్షపతి చారి ఆధ్వర్యంలో 182వ బూత్ అధ్యక్షులు వెంకటేష్ నివాసంలో ప్రధాని నరేంద్ర మోడీ 124వ మన్ కీ బాత్ ఎపిసోడ్ ను రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్ మహేశ్వరం నియోజకవర్గం బిజెపి ఇన్చార్జి అందెల శ్రీరాములు యాదవ్ స్థానిక బిజెపి నాయకులతో కలిసి విక్షించారు. ఈ సందర్భంగా ప్రధాని మోడీ ప్రసంగిస్తూ భారత విద్యార్థులు అంతర్జాతీయ స్థాయిలో సత్తా చాటుతున్నారని.. విజ్ఞానం, క్రీడలు సాంస్కృతిక రంగాలలో భారత సాధించిన విషయాలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ మాజీ ఫ్లోర్ లీడర్ కీసర గోవర్ధన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ధ్యాసాని తిరుపతిరెడ్డి, కార్యదర్శి వేణుగోపాల్ రెడ్డి, ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకులు చిల్లంపల్లి రాజశేఖర్, బిజెపి నాయకులు శ్రీనివాస్ రెడ్డి, లిక్కి కృష్ణారెడ్డి, శ్యాంసుందర్, గోపాల్, బీజేవైఎం నాయకులు కార్తీక్ సాగర్, మనీష్ ముదిరాజ్, సంపట్ల అనిల్, అరవింద్,నవీన్ చారి, బడంగ్ పేట్ కార్పొరేషన్ మాజీ బీజేపీ అధ్యక్షులు చెరుకుపల్లి వెంకటరెడ్డి, సరూర్నగర్ డివిజన్ మాజీ అధ్యక్షులు సిద్దు ముదిరాజ్, బీజేవైఎం నాయకులు ప్రేమ్ యాదవ్, ఎం. శివకుమార్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బోనాల ఉత్సవాలలో పాల్గొన్న మాజీ మేయర్ పారిజాత రెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్(జులై 27):పలు కాలనీలలోని బోనాల ఉత్సాహాలలో పాల్గొన్న మాజీ మేయర్ పారిజాతా రెడ్డి. మహే శ్వరం నియో జకవర్గంలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అల్మాస్ గూడ, గుర్రం గూడ కుర్మల్ గూడ కాలనీలలో బోనాల పండుగను పురస్కరించుకొని మాజీ మేయర్ చిగురింత పారిజాత నరసింహారెడ్డి ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ... నియోజకవర్గ ప్రజలందరికీ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఎల్లవేళ అమ్మవారి కృపాకటాక్షాలు ఉండాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో గుర్రం లక్ష్మారెడ్డి, దిండు శ్రీనివాస్ గౌడ్, గడ్డం లింగారెడ్డి, వెంకటేష్ గౌడ్, ఐలమని, జెల్లా రమేష్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, బోద్ర మోని మధు, జంపయ్య, తదితరులు పాల్గొన్నారు.



## అన్ని రంగాలలో విద్యార్థులు ముందుకు సాగాలి





బాలాపూర్ మేజర్ న్యూస్(జులై 27): రాబోయే కాలానికి మారుతున్న టెక్నాలజీకి అనుకూలంగా కోర్సులను ఎంపిక చేసుకొని ప్రతి విద్యార్థి అన్ని రంగాల్లో ముందు కు సాగాలని విచ్చేసిన అతిథులతోపాటు మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి కోరారు.మహేశ్వరం నియోజక వర్గం లోని మీర్ పేట్ లోని తీగల కృష్ణారెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో 5వ గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ సి.ఎస్(ఐఏఎస్) ఎల్వి సుబ్రహ్మణ్యం తోపాటు మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి హాజరయ్యారు. ఎల్వి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ... గ్రాడ్యుయేషన్ డే సందర్భంగా పట్టభద్రులైన విద్యార్థిని విద్యార్థులకు శుభాకాంక్షలు అభినందనలు తెలిపారు.బాధ్యతాయుతమైన పౌరులుగా ఉండాలని విద్యార్థులు విజయవంతంగా గ్రాడ్యుయేట్లుగా తీర్చిదిద్దటం ఇన్ని వేల మందికి విద్యను అందిస్తున్న కృష్ణా రెడ్డి కళాశాల యాజమాన్యం కు అభినందనలు తెలిపారు.ముఖ్యంగా విద్యార్థిని విద్యార్థులు గ్రాడ్యుయేషన్ కంప్లీట్ అవగానే ఉన్నతమైన శిఖరాలను అధిరోహించే విధంగా మీరు భవిష్యత్ కార్యాచరణ ఏర్పాటు చేసుకొని రాబోయే కాలానికి మారుతున్న టెక్నాలజీకి అనుకూలంగా కోర్సులను ఎంపిక చేసుకుని ముందుకు సాగాలని కోరారు. నేర్చుకున్న విద్యతో పాటు సంస్కారం గురువులను, తల్లిదండ్రులను గౌరవించడం చదువే కాకుండా సమాజానికి కూడ ఉపయోగపడేలా ఏదైనా ఒక మంచి పని నేర్చుకొని ముందుకు సాగాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ తీగల కృష్ణారెడ్డి, సెక్రటరీ హరినాథ్ రెడ్డి, ట్రెజరర్ అమర్నాథ్ రెడ్డి, మాజీ జిల్లా పరిషత్ చైర్పర్సన్ తీగల అనిత రెడ్డి, ప్రిన్సిపల్స్ రవిశంకర్, మురళీమోహన్, హెచ్వోడీలు అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## వరుణ యాగంలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



**మొదటిపేజీ తరువాయి...** గంధం గూడ లోని కేకే నగర్ ఫేస్ 1, కృష్ణారెడ్డి నగర్, శాంతి స్టేట్, ఫీల్ గుడ్ హోమ్స్, వినాయక్ నగర్ కాలనీవాసులందరూ కలిసి వరణ హోమాన్ని చేశామన్నారు. అనాదిగా వస్తున్న ఆచార ప్రకారం వానదేవుడిని ప్రసన్నం చేసుకోవడానికి వరుణ యాగాన్ని నిర్వహించమన్నారు. వర్షాలు సకాలంలో కురిసి చెరువులు కుంటలు పూర్తిస్థాయిలో నిండి మంచినీటి కష్టాలు తొలగిపోవాలని సంకల్పంతో ఈ హోమాన్ని తలపెట్టామన్నారు. అనంతరం అన్నప్రసాదం కార్యక్రమం చేశాము అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేకే నగర్ ఫేస్ 1 నుండి రాధాకృష్ణ, రమేశ్, కిషోర్, శాంతి ఎస్టేట్‌కు చెందిన రామన్న, వెంకటేశ్, దామన్న, కిష్టారెడ్డి కాలనీకి చెందిన గోపాలాచారి, రాంచరణ్, వినాయకనగర్ కు చెందిన నరసింహులు, శ్రీనివాస్, ఫీల్‌గుడ్ హోమ్ నుంచి హేమశేఖర్, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేష్ , రాందాస్ ముదిరాజ్ , మహేంద్ర గౌడ్ , రాజేందర్ రెడ్డి , మాజీ కార్పోరేటర్లు , స్థానిక నాయకులు డప్పు నవీన్ కుమార్, తలారి ప్రేమ్ కుమార్, బోగల శ్రీనివాస్, తలారి పాండు, అంకం శ్రీనివాస్ నేత, కొరివి గణేష్ , షాపురం టింకు రెడ్డి,వినయ్ రెడ్డి, హరీష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## బోనమెత్తిన యంజల కుటుంబ సభ్యులు

### జల్‌పల్లిలో ఘనంగా బోనాల ఉత్సవాలు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జూలై 27):జల్ పల్లి మున్సిపాలిటీ, జల్ పల్లి గ్రామంలో ఆదివారం శ్రావణ మాస బోనాలు ఘనంగా నిర్వహించారు. బోనాల ఉత్సవాలను పురస్కరించుకొని జల్ పల్లి గ్రామంలోని యంజాల కుటుంబ ఆడపడుచులు బోనమెత్తి అమ్మవారికి మొదటి బోనం సమర్పించి, మొక్కలు తీర్చుకున్నారు. గ్రామంలోని ఆడపడుచులు సాంప్రదాయ దుస్తులు ధరించి, ఉదయం నుంచే అమ్మవారికి బోనాలు సమర్పించి, తమ గ్రామంలోని ప్రజలకు ఎలాంటి ఆపదలు రాకుండా చూడాలని అమ్మవారికి బోనాలు సమర్పించారు. అనంతరం గ్రామంలోని యువకులు సాయంత్రం అమ్మవారికి తొట్టెల ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. డప్పు చప్పులతో, ఆట పాటలతో, పోతరాజుల విన్యాసాలతో ఎంతో ఉత్సాహంగా అమ్మవారి తొట్టెల ఊరేగింపు నిర్వహించి గ్రామంలో కొలువుదీరిన అమ్మవార్లకు తొట్టెలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని పెద్దలు, ప్రజలు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ముష్కిన్ చెరువును కాపాడుకుందాం...



**మొదటిపేజీ తరువాయి...** బుల్కాపూర్ నాలా కుదించుకు పోవడం, ప్రస్తుతం ఆ నాలా ద్వారా మురుగునీరు చేరడం, ఆ నీరు ప్రస్తుతం ముష్కిన్ చెరువు ప్రఖ్యాత ఆంజనేయ ఆలయం దగ్గర హైదరాబాద్‌కి మంచినీరు అందించే గండిపేట కాండూట్ పై నుండి ప్రవహిస్తున్న కారణంగా పూర్తిస్థాయి మురుగునీటి వ్యవస్థను కట్టడి చేస్తూ నిర్మించి మురుగు నీరు మళ్లించాలని పలుమార్లు అధికారులను కోరినా ఏ పని ముందుకు జరుగలేదని, ఇప్పటికైనా మున్సిపల్, హైడ్రా అధికారులు చోరవ చూపించి చెరువుకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కుంభగళ్ల ధనరాజ్, గుట్టమీది నరేందర్, బొమ్ము ఉపేంద్రనాథ్ రెడ్డి, బాబురావు, సుమన్, శ్రీశైలం, యాలల కిరణ్, మహమ్మద్ ఆరిఫ్, సుమనలిని, షాంలెట్ రేఖ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలలోని ప్రజలకు నాణ్యమైన వైద్యాన్ని అందించాలి



**మొదటిపేజీ తరువాయి...** ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శంకరపల్లి పట్టణ కేంద్రంలో ప్రజలకు అందుబాటులో కార్పొరేట్ ఆసుపత్రి నిర్మించడం సంతోషంగా ఉందని అన్నారు. ఎమర్జెన్సీ సమయంలో నగరానికి వెళ్లడానికి వీలు లేకుండా నాణ్యమైన వైద్యాన్ని ప్రాణః ఆసుపత్రి అందించాలని వారు సూచించారు. ప్రాణః ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ బెజుగం వినయ్ మాట్లాడుతూ శంకర్పల్లి ప్రజలకు నాణ్యమైన వైద్యాన్ని అందించడానికి ఆసుపత్రి ఏర్పాటు చేశామని తెలిపారు. 24 గంటలు ప్రజలకు ఎల్లప్పుడూ ఆసుపత్రి డాక్టర్లు అందుబాటులో ఉంటారని అన్నారు. ప్రాణః ఆసుపత్రిలో కార్పొరేట్ స్థాయిలో ప్రజలకు కావలసిన అన్ని ఎమర్జెన్సీ వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. శంకర్పల్లి ప్రజలకు తన వంతు సేవలు చేయడానికి అతి తక్కువ ఖర్చులకే కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని అందించడానికి ప్రాణః ఆసుపత్రి ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శంకర్పల్లి మండల మరియు మున్సిపల్ నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అబ్దుల్ కలాం వర్ధంతి సందర్భంగా నివాళులర్పించిన పూలపల్లి కృష్ణారెడ్డి



గండిపేట్ మేజర్ న్యూస్ ( జులై 27)భారత మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం వర్ధంతిని పురస్కరించుకొని ఆదివారం హైదర్షాకోట్ లోని అబ్దుల్ కలాం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పూలపల్లి కృష్ణారెడ్డి . ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ అబ్దుల్ కలాం దేశానికి చేసిన సేవ వెలకట్టలేనిది అన్నారు. భారతదేశాన్ని చూస్తే శత్రు దేశాలు గడగడలాడే విధంగా అను కేంద్రాలను ఏర్పాటు చేసిన మహనీయుడు అని గుర్తు చేశారు. నేటి యువత అబ్దుల్ కలాం ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు హరీష్ గౌడ్, రాంప్రసాద్, లక్ష్మణ్ ,సిద్దు, విష్ణు ,శ్రీనివాస్ ,వేణు ,అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## తాండూరు కాగ్నా నది బ్రిడ్జి సంఘటనలో

# సమగ్ర విచారణ జరిపిస్తాం

తాండూరు/యాలాల మేజర్ న్యూస్(జూలై 27): గత బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ హయాంలో ఎన్నో అక్రమాలు,అవినీతి చోటు చేసుకున్నదని ఇందులో భాగంగానే అభివృద్ధి పనుల విషయంలో నాణ్యత లేకుండా నిర్మాణాలు చేపట్టడంతో ఎన్నో అనర్థాలు జరుగుతున్నాయని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు.తాండూరు పట్టణ సమీపంలోని కొడంగల్ రోడ్డు మార్గంలో వెళ్లే కాగ్నా నది బ్రిడ్జిని ఆయన ఆదివారం నాడి సందర్శించి తీరుతెన్నులు తెలుసుకున్నారు.పలువురు ప్రజా ప్రతినిధులు,వివిధ శాఖల అధికారులతో కుడి పర్యవేక్షణ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాగ్నా నదిపై కొత్తగ నిర్మించిన బ్రిడ్జి నాణ్యత లేకుండా నిర్మాణం చేపట్టడం తో ఇప్పుడు ఘోరంగా తయారైందని,బ్రిడ్జి పై పెద్దపెద్ద రంధ్రాలు ఏర్పడడంతో ఎన్నో రకాలుగా అనర్థాలు ఏర్పడుతు న్నాయి అని ఆయన అన్నారు.దాదాపుగా పదహారు కోట్ల ఎనబై లక్షలతో నిర్మించిన ఈ బ్రిడ్జి మూడు సంవత్సరాలు కాకముందే కుంగిపోతున్న దని ఆయన మండిపడ్డారు.గత పాలకులు కమిషన్ ల కోసం కక్కుర్తి పడడం తోనే కాంట్రాక్టర్లు అడ్డదిడ్డం



గా పనులు చేశారని ఎమ్మెల్యే మండిపడ్డారు.గత పాలకులకు అభివృద్ధి పై శ్రద్ధ లేదని కమిషన్ లపై శ్రద్ధ ఉన్నదని ఆయన అన్నారు.ఈ బ్రిడ్జి విషయంలో సమగ్ర విచారణ జరిపిస్తాం అని ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట తాండూరు సబ్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్ తోపాటు తాండూరు మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నేతలు బంటు వేణుగోపాల్, ఉదయ్ భాస్కర్ రెడ్డి, చంద్రశేఖర్, తదితరులు ఉన్నారు.

# "ప్రతి రైతుకు ఫార్మర్ ఐడీ తప్పనిసరి"

- జిల్లా వ్యవసాయ అధికారి కె.చంద్రకళ
- కేంద్ర పథకాల లబ్ది కోసం ఆధార్, భూమి వివరాలతో వెంటనే రిజిస్టర్

**కావాలి: అధికారుల సూచన**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్(జూలై 27): భూమి కలిగిన ప్రతి రైతు తక్షణమే ఫార్మర్ రిజిస్ట్రేష న్ పూర్తిచేసుకోవాలని మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా వ్యవసాయ శాఖ అధికారిణి కె. చంద్రకళ సూచిం చారు. కేంద్ర పథకాల లబ్ధి పొందేందుకు ఇది తప్పనిసరని ఆమె స్పష్టం చేశారు. ఆధార్, భూ యాజమాన్య వివరాలతో కేంద్ర ప్రభుత్వం 11 అంకెల ఫార్మర్ ఐడీని జారీ చేస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..

రైతులు ఆధార్ కార్డు, భూమి పాస్‌బుక్, బ్యాంక్ ఖాతా వివరాలు, ఆధార్‌కు లింక్ అయిన మొబైల్ నంబర్‌తో సమీప వ్యవసాయ కార్యాలయాన్ని సంప్రదించి రిజిస్ట్రేషన్ పూర్తిచేయాలని కోరారు.



రెవెన్యూ శాఖ నుంచి పొందిన భూ వివరాలతో ఈ డేటా సిద్ధం చేస్తామని వివరించారు.

**ఫార్మర్ రిజిస్ట్రీ ఎందుకు అవసరం?**

పీఎం కిసాన్ వంటి కేంద్ర పథకాల అమలులో రైతు పేరు తప్పనిసరిగా ఫార్మర్ లిస్టులో ఉండాలని కె. చంద్రకళ పేర్కొన్నారు. తదుపరి విడత నిధుల మంజూరుకు ఈ రిజిస్ట్రేషన్ కీలకమని తెలిపారు. అయితే రాష్ట్ర పథకాలతో ఈ ఐడీకి సంబంధం లేదని స్పష్టం చేశారు.

**ఆధార్–భూమి వివరాల్లో సరిపోలిక అవసరం**

రాష్ట్రవ్యాప్తంగా కొన్ని చోట్ల అడ్రస్ తేడాల కారణంగా రిజిస్ట్రేషన్‌లో సమస్యలు తలెత్తుతున్నాయని అధికారులు తెలిపారు. మీసేవ కేంద్రాల్లో వివరాలు సరిచేసుకుని వెంటనే నమోదు చేసుకోవాలని సూచించారు.

**రిజిస్ట్రేషన్‌కి అవసరమైన పత్రాలు:**

ఆధార్ కార్డు, భూమి పాస్‌బుక్, బ్యాంక్ ఖాతా వివరాలు, ఆధార్‌కు లింక్ అయిన మొబైల్ నంబర్

**రైతులకు సూచనలు:**

రిజిస్ట్రేషన్ పూర్తయిన తరువాత తమ పేరు ఫార్మర్ లిస్టులో ఉందో లేదో PM-KISAN పోర్టల్ ద్వారా పరిశీలించాలి. ఇంకా e-KYC పూర్తి చేయని రైతులు వెంటనే పూర్తి చేయకపోతే పీఎం కిసాన్ నిధులు నిలిచే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.

# ఉచిత వైద్య శిబిరాలతో పేదలకు మేలు....

**జిల్లా రీజినల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి..**

శామీర్ పేట,మేజర్ న్యూస్(జూలై27): ఉచిత వైద్య శిబిరాలు పేదలకు ఎంతో మేలు అని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా రీజినల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి అన్నారు. తూముకుంట మున్సిపాలిటీ దేవర యంజాల్ లో ఆదివారం న్యూ కాలనీ యూత్ ఆధ్వర్యంలో జీవీకే గ్రీన్ హెల్త్ హాస్పిటల్ వారు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 72 మందికి షుగర్,రక్త, థైరాయిడ్ పలు వైద్య పరీక్షలు చేసి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు.

సందర్భంగా జైపాల్ రెడ్డి మాట్లాడుతూ.....

జీవీకే గ్రీన్ హెల్త్ హాస్పిటల్ వారు ఉచిత వైద్య శిబిరం నిర్వహించి ఉచితంగా మందుల పంపిణీ చేయడం అభినందనీయమని కొని ఆడారు. ఇటువంటి వైద్య శిబిరాలు పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ



కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ నర్సింగరావు గౌడ్, బీటెక్ సాయి, యూత్ సభ్యులు, జీవీకే గ్రీన్ హెల్త్ హాస్పిటల్ యజమాన్యం, డాక్టర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# గ్రామ పాలన అధికారి లైసెన్సుడ్ సర్వేయర్ పరీక్ష సెంటర్ తనిఖీ

మొదటిపేజీ తరువాయి...

పరీక్షల నిర్వహణ తీరును పరిశీలించారు. అభ్యర్థుల హాజరు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా, పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. ఉదయం 10.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు కొనసాగిన గ్రామ పాలన అధికారి పరీక్షకు 83 మంది అభ్యర్థులకు గాను, 66 మంది హాజరయ్యారని, 17మంది గైర్హాజరు అయినట్లు కలెక్టర్ తెలిపారు. లైసెన్స్ సర్వేయర్ల పరీక్షకు సంబంధించి ఉదయం సెషన్ లో 10.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు జరిగిన పరీక్షకు 139 మంది అభ్యర్థులకు గాను 121 మంది హాజరయ్యారని, 18 మంది గైర్హాజరు అయినట్లు తెలిపారు. లైసెన్సెడ్ సర్వేయర్ అభ్యర్థులకు మధ్యాహ్నం 2.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు జరిగే పరీక్షను కూడా కట్టుదిట్టంగా నిర్వహించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. పోలీసు బందోబస్తుతో పాటు ఎలాంటి కాపీ జరుగకుండా పరీక్ష ను సజావుగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. కలెక్టర్ గారితో పాటు అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, ఆర్ డి ఓ వాసు చంద్ర, డి టి డి ఓ కమలాకర్ రెడ్డి, మైనార్టీ వెల్ఫేర్ రాజేశ్వరి, తహసీల్దార్ లక్ష్మి నారాయణ,పరీక్ష కేంద్రం చీఫ్ సూపరిం టెండెంట్ నెమత్ హాలీ, తదితరులు ఉన్నారు.

## కవులు కళాకారులకు రచయితలకు

# తెలంగాణ ప్రాంతం పుట్టినిల్లు

మొదటిపేజీ తరువాయి...

దాశరధికి 1974 లో కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు లభించడం వారి కవితా ప్రతిభకు ఒక మచ్చు తునక. దాశరధిని గౌరవిస్తూ సాహిత్య రంగంలో కృషి చేసిన వారిని గుర్తించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దాశరధి సాహితీ పురస్కారాలను అందిస్తుంది. ఆధునిక తెలుగు సాహితీ రంగంలో సినారె గారంతటి గొప్ప వ్యక్తి మరొకరు లేరు. కవిగా, సాహితీవేత్తగా, రచయితగా వారు బహుముఖ ప్రజ్ఞాశాలి. వారి ప్రతిభను గుర్తించి జ్ఞానపీఠ్ పురస్కారం, పద్మశ్రీ, పద్మభూషణ్, నంది పురస్కారంతో పాటుగా ఇంకా ఎన్నో అవార్డులు, రివార్డులు, గౌరవ డాక్టరేట్లు వరించాయి. అద్భుతమైన సినీ గీతాలను రచించి సంగీత అభిమాను లను అలరింపచేశారు. తెలుగు సినిమా రంగంలో ఎన్నో ఆల్ టైమ్ హిట్ సాంగ్స్ లను రచన చేసింది మన సి.నారాయణ రెడ్డి గారు. కవులు, కళాకారులు, రచయితలు సామాజిక వైద్యులు. తమ రచనలతో సమాజాన్ని కదిలించే శక్తి కలిగిన వారు. అందుకే కవులకు, కళాకారులకు సమాజంలో ఎల్లప్పుడూ ఆదరణ ఉంటుంది. కవులకు, కళాకారులకు మరణం ఉండదు, భౌతికంగా వారు దూరమైనా వారి చేతి నుండి జాలువారిన సంపద ఎల్లకాలం జీవించే ఉంటుంది. అంతటి గొప్ప కవులు, రచయితలైన దాశరధి గారిని, సినారె గారిని గౌరవిస్తూ వారి జయంతి వేడుకలను నిర్వహిస్తున్న మీ అందరిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను.

# నిజాయితీ చాటుకున్న ఆటో డ్రైవర్...

## ఆటో డ్రైవర్‌ను సన్మానించిన సీఐ శ్రీనాథ్...




ఆటో డ్రైవర్ను సన్మానిస్తున్న సిఐ శ్రీనాథ్

శామీర్ పేట,మేజర్ న్యూస్(జూలై 27): ఆటోలో మర్చిపోయిన యువతి హ్యాండ్ బ్యాగ్ను అప్పగించిన ఆటో డ్రైవర్ నందకిషోర్ ఈ సంఘటన శామీర్ పేట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది.

**పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.....**

శుక్రవారం సాయంత్రం 6 గంటల సమయంలో ఆటో డ్రైవర్ నందకిషోర్ తన ఆటో(టీఎస్ 36 టిఏ 3028) లో ప్రయాణించిన ఓ యువతి హ్యాండ్ బ్యాగ్ మర్చిపోయి, దిగిపోయింది. దీని గమనించిన ఆటో డ్రైవర్ నిజాయితీతో వెంటనే శామీర్ పేట పోలీస్ స్టేషన్ లో అప్పగించాడు. వెంటనే విచారణ చేపట్టిన సిఐ శ్రీనాథ్ అల్వాల్ ప్రాంతానికి చెందిన నల్ల గల్ల రాణి కు చెందిన హ్యాండ్ బ్యాగు గా గుర్తించారు. వెంటనే ఆమెను పోలీస్ స్టేషన్ కి పిలిపించి హ్యాండ్ బ్యాగ్ ను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె శామీర్ పేట పోలీసులకు ధన్యవాదాలు తెలియజేశారు.ఈ సందర్భంగా నిజాయితీతో బ్యాగును అప్పచెప్పిన ఆటో డ్రైవర్ నందకిషోర్ ను సిఐ శ్రీనాథ్ శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై దశరథ్, బాధితురాలు పాల్గొన్నారు.

# పోరాటాలకు సిద్ధంగా ఉండండి

- జర్నలిస్టుల పట్ల పాలకుల వివక్షను ప్రతిఘటిద్దాం
- తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య
- నియంతృత్వ ధోరణికి టిడ బ్లూజేఎఫ్ దూరం
- టిడబ్లూజేఎఫ్ జిల్లా కార్యదర్శి ఎం.సైదులు
- ఫెడరేషన్‌లో భారీగా చేరిన షాద్‌నగర్ డివిజన్ జర్నలిస్టులు



సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య



ఫెడరేషన్‌లో సభ్యత్వం ఇస్తున్న రాష్ట్ర నాయకులు

షాద్‌నగర్, ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ (జులై 27): జర్నలిస్టుల సమస్యల సాధనకై టిడబ్లూజేఎఫ్ ఆద్వర్యంలో ప్రతి జర్నలిస్టు పోరాటాలకు సిద్ధంగా ఉండాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య పిలుపునిచ్చారు. ఆదివారం షాద్‌నగర్ పట్టణ శివారులోని స్వదేశి (కంట్రి సైడ్) రిసార్ట్‌లో టిడ బ్లూజేఎఫ్ షాద్‌నగర్ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు రాఘవేందర్ గౌడ్, నరేశ్‌ల ఆద్వర్యంలో డివిజన్ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య, ఉపాద్యక్షులు బండి విజయ్‌కుమార్, జగన్, రామారావు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎమ్ సైదులు, నేషనల్ కౌన్సిల్ సభ్యులు దేవేందర్, జిల్లా కమిటీ సభ్యులు లక్కాకుల రమేశ్ కుమార్, నర్సింహ్మా రెడ్డి, జిల్లా బ్యూరోలు రఘుపతి, శేరిబాయి గణేశ్, శ్రీనివాస చారి, చంద్ర శేఖర్ తదితరులు ముఖ్యులుగా హాజరయ్యారు. ముందుగా షాద్‌నగర్ డివిజన్ పరిధిలో వివిద జర్నలిస్టు సంఘాలలో ఉన్న వారంతా సీనియర్ జర్నలిస్టు ఖాజాపాషా కెపి ఆద్వర్యంలో రాష్ట్ర నాయకత్వం చేతుల మీదుగా సభ్యత్వాన్ని తీసుకున్నారు. ఈ సందర్బంగా రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య మాట్లాడుతూ జర్నలిస్టుల పట్ల పాలకులు వివక్షత పాటిస్తున్నారని, గత పదేళ్లుగా జర్నలిస్టులను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. జర్నలిస్టులకు కనీస గౌరవం ఇవ్వకుండా వ్యవహరించిన ఆ పాలకులను ప్రజాక్షేత్రంలో ఓటు ద్వారా ప్రజలు ఇంటికే పరిమితం చేశారన్నారు. ప్రస్తుతం ఉన్న పాలకులు కూడా జర్నలిస్టుల గురించి ఆలోచించడం లేదన్నారు. సమస్యల సాదన కోసం జర్నలిస్టులంతా ఏకం కావాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. నూతనంగా ఏర్పాటయిన ప్రభుత్వానికి సహితం పరిస్థితులు చక్కదిద్దుకోవడానికి సమయం కూడా ఇచ్చామన్నారు. అయినా జర్నలిస్టుల సమస్యల పట్ల దృష్టి సారించకపోవడం బాదాకరమన్నారు. ఫెడరేషన్ ఆద్వర్యంలో జర్నలిస్టుల సమస్యల పట్ల నిరంతర పోరాటం కొనసాగుతుందన్నారు. భవిష్యత్‌లో జర్నలిస్టుల సంక్షేమం కోసం ప్రత్యేక కార్యాచరణ ద్వారా ముందుకు పోదామన్నారు. అన్ని జర్నలిస్టు సంఘాల మాదిరిగా ఫెడరేషన్‌లో నియంతృత్వ దోరణి ఉండదని, నిజమైన వర్కింగ్ జర్నలిస్టులకు టిడబ్లూజేఎఫ్ వేదికగా ఉటుందన్నారు. యూనియన్ పిలుపు మేరకు షాద్‌నగర్ డివిజన్‌లో 77 మంది వర్కింగ్ జర్నలిస్టులు సంఘంలో చేరడం ఎంతో సంతృప్తి నిచ్చిందన్నారు. టిడబ్లూజేఎఫ్ ఆద్వర్యంలో జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ఉవ్వెత్తున ఉద్యమాలు చేయడానికి వెనకాడబోమన్నారు.



ఫెడరేషన్‌లో చేరిన జర్నలిస్టులతో రాష్ట్ర, జిల్లా నాయకులు

## సొంతింటికి వచ్చిన ఆనందం ఉంది – సీనియర్ జర్నలిస్టు ఖాజాపాషా కెపి



తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్‌లో చేరడం నాకు సొంతింటికి వచ్చిన ఆనందాన్ని కలిగించిందని సీనియర్ జర్నలిస్టు కేపి అన్నారు. గతంలో ఫెడరేషన్ ఆద్వర్యంలో ఎన్నో పోరాటాలు చేశామని మళ్లీ జర్నలిస్టుల సంక్షేమం కోసం ఉద్యమిస్తామన్నారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలో ఉన్న పాత పరిచయాల ద్వారా అక్కడ కూడా ఫెడరేషన్‌లో బారీగా చేరికలు ఉండేలా చూస్తానన్నారు. ఈ కార్యక్రమంలో రంగనాథ్, సంజీవ్, భవాని వేణోగోపాల్, సరాపు రమేశ్ కుమార్, మన్సూర్ అలీఖాన్, ప్రవీణ్‌కుమార్, రాజేశ్, సురేశ్, చక్రవర్తి, రమణగౌడ్, దిశ రమేశ్, రమణ గౌడ్, ఖాజాపాషా (లడ్డూ), మశ్చందర్, వెంకటయ్య, విష్ణు, మధుగౌడ్, వహీద్, నరేందర్, లక్ష్మణ్, రాజశేఖర్, గోపాల్, రుక్కయ్య, మహేశ్, రవి కుమార్, సాయినాథ్ రెడ్డి, రాకేశ్, ఆనంద్, నరేందర్, హర్షద్, షబ్బీర్, బాలీశ్వర్, రామకృష్ణ, శ్రీను, సందీప్, జగన్, బాలు, చందర్ రాజు, శంకర్, రాము, ప్రవీణ్, రవి, యాదయ్య, తిరుమలరావు, బాలుతో పాటు పెద్ద ఎత్తున జర్నలిస్టులు పాల్గొన్నారు.

## రాబోయే రోజుల్లో జర్నలిస్టులకు గడ్డుకాలం.. జిల్లా కార్యదర్శి సైదులు




నేటి సమాజంలో సోషల్ మీడియా, పత్రికా రంగంలో వచ్చిన మార్పుల కారణంగా వర్కింగ్ జర్నలిస్టులు రాబోయే రోజుల్లో గడ్డుకాలం ఎదుర్కునే పరిస్థితి వస్తుందని టిడబ్లూజేఎఫ్ జిల్లా కార్యదర్శి ఎం.సైదులు అన్నారు. దీన్ని ఎదుర్కునేందుకు ప్రతి ఒక్కరు పోరాటాలకు సిద్ధంగా ఉండాలన్నారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం ఫెడరేషన్ నిరంతర పోరాటం సాగిస్తున్నామని, ఈ పోరాటం సమస్యలు పరిష్కారం అయ్యేవరకు కోనసాగుతుందన్నారు. జర్నలిస్టుల సంక్షేమం పేరుతో కొన్ని సంఘాలు జర్నలిస్టుల పట్ల నియంతృత్వ దోరణి కొనసాగిస్తున్నాయన్నారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ నియంతృత్వ పద్దతికి పూర్తిగా వ్యతిరేఖమన్నారు. నిరంతరం సమస్యల సాధన కోసం పనిచేసే జర్నలిస్టులు తమ సమస్యల పరిష్కారానికి నోచుకోకపోవడం శోచనీయ మన్నారు. అక్రిడేషన్, హెల్త్ కార్డులు, ఇళ్ల స్థలాల వంటి వాటిని పోరాడి సాదించుకుందామన్నారు. అదేవిదంగా ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి విజయ్‌కుమార్, జగన్ లు మాట్లాడుతూ కనివిని ఎరుగని రీతిలో రంగారెడ్డి జిల్లాలో ఫెడరేషన్ బలోపేతం అవుతుంది అని, షాద్‌నగర్ నియోజకవర్గంలో ఖాజా పాష చేరికతో సంఘం గత వైభవాన్ని అందుకుందన్నారు. ఫెడరేషన్ బలోపేతానికి ఎంగానో కృషిచేసిన డివిజన్ కమిటీకి అభినందనలు తెలిపారు. ఐక్యంగా ఉండి హక్కుల కోసం ముందుకు సాగాలన్నారు.

## నూతన ఒరవడికి శ్రీకారం .. జిల్లా బ్యూరో గణేశ్



రంగారెడ్డి జిల్లాలో జర్నలిస్టుల పేరు చెప్పుకుని ఏకచక్రాదిపత్యంగా వ్యవహారం నడిపించిన వారికి టిడబ్లూజేఎఫ్ ఆద్వర్యంలో కనువిప్పు కలిగేలా జర్నలిస్టుల అభివృద్ధికి కృషిచేస్తామని జిల్లా బ్యూరో గణేశ్ అన్నారు. జిల్లాలో ఎక్కడ జర్నలిస్టులకు ఇబ్బంది కలిగినా వారి వెన్నంటే ఉండి అండగా నిలుస్తామన్నారు. మిగతా సంఘాల మాదిరిగా అవసరానికి వాడుకుని వదిలేసే పరిస్థితి ఫెడరేషన్‌లో ఉండదన్నారు. జర్నలిస్టుల సంక్షేమమే ద్యేయంగా ఫెడరేషన్ రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ నాయకత్వం పనిచే స్తుందన్నారు. షాద్‌నగర్‌లో ఒకప్పుడు మీడియాలో పనిచేసే పరిస్థితి బిన్నంగా ఉండేదన్నారు. ఇప్పుడా పరిస్థితి ఉండదని ప్రతి ఒక్క జర్నలిస్టుకు సంఘం అండగా నిలుస్తుందన్నారు.

## జర్నలిస్టు వృత్తి ఎంతో పవిత్రమైనది – ఎల్ మోహన్‌రెడ్డి



జర్నలిస్టుల వృత్తి ఎంతో పవిత్ర మైనదని, వృత్తి దర్మాన్ని కాపాడటంలో ప్రతి జర్నలిస్టు బాద్యతాయుతంగా వ్యవహరించాలని షాద్‌నగర్ సీనియర్ జర్నలిస్టు లట్టుపల్లి మోహన్ రెడ్డి అన్నారు. ఏ రాజకీయ పార్టీలకు సంబందంలేని యూనియన్‌లో ఉన్నప్పుడే జర్నలిస్టులకు న్యాయం జరుగుతుందన్నారు. జర్నలిస్టులు వారు చేసే పనిలో మచ్చలేకుండా చూసుకుని, జర్నలిజానికి వన్నె తేవాలని సూచించారు. వృత్తి పరమైన సమస్యలు వస్తూనే ఉంటాయి, జాగ్రత్తగా మసులుకోవాల్సిన బాద్యత మనపై ఉందన్నారు.

# గోవిందాయపల్లి తాండలో ఘనంగా ముత్యాలమ్మ బోనాలు




కడ్తాల్, మేజర్‌న్యూస్ (జూలై 27): కడ్తాల్ మండలం గోవిందాయపల్లి తాండలో ఆదివారం ముత్యాలమ్మ బోనాల కార్యక్రమాన్ని గ్రామస్థులు ఘనంగా జరుపుకున్నారు.బోనాల ఉత్సవాలను పురస్కరించుకొని అమ్మవారి ఆలయాన్ని పచ్చటి తోరణాలతో శోభాయ మానంగా అలంకరించారు. ఈ సందర్భంగా సేవాలాల్ ఆలయం నుండి గ్రామం వరకు గుర్రంపై సేవాలాల్ చిత్రపటాన్ని ర్యాలీగా గ్రామానికి తీసుకువచ్చి పూజలు నిర్వహించారు.అనంతరం మహిళలు పెద్ద ఎత్తున గిరిజన సాంప్రదాయ దుస్తులతో బోనాలను ఊరేగింపుగా ఆలయానికి చేరుకొని అమ్మవారికి నైవేద్యం సమర్పించి మొక్కుబడులు తీర్చుకున్నారు.బోనాల ఉత్సవాల్లో కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే గుర్కా జైపాల్‌యాదవ్, కడ్తాల్ మాజీ జడ్‌పిటిసి, ఎల్‌హెచ్‌పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జర్పుల దశరథ్‌నాయక్,కడ్తాల్ మాజీ సర్పంచ్, సర్పంచ్‌ల ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షులు గూడూరు లక్ష్మినర్సింహ్మారెడ్డి, మాజీ వైస్ ఎంపిపి ఆనంద్, మాజీ ఎంపీటీసీలు, గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, పాత్లావత్ లచ్చిరామ్ నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహ్మముదిరాజ్‌లు పాల్గొని అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్‌లు సంతోష్ నాయక్, రామకృష్ణ, నాయకులు జోగు వీరయ్య, మంగళపల్లి నర్సింహ్మా, ఆలయ చైర్మన్ శత్రు నాయక్, వైస్ చైర్మన్‌లు సభావత్ రాములు నాయక్, బాణావత్ సాయి లాల్, పాత్లావత్ మన్య సభావత్ నిరంజన్, సభావట్ సేవ్య నాయక్, శంకర్ నాయక్, పూజారి తావూరియా నాయక్ తాండవాసులు, భక్తులు పాల్గొన్నారు.



## చేవెళ్లలో ఘనంగా సత్యసాయి బాబా శతజయంతి వేడుకలు



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (జూలై 27) ః భగవాన్ శ్రీశ్రీశ్రీ సత్యసాయి బాబా శతజయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. చేవెళ్లలోని శ్రీసత్యసాయి మందిర ఆవరణం, చేవెళ్లలోని పల్లవి ఫ్రీ ప్రైమరీ స్కూల్, శ్రీచైతన్య జూనియర్, డిగ్రీ కళాశాల ఆవరణలో శతజయంతి ఉత్సవాల్లో భాగంగా శ్రీసత్యసాయి సేవా సంస్థ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర మహిళా యూత్ కో–ఆర్డినేటర్ నాగజ్యోతి, రంగారెడ్డి జిల్లా మహిళా కో–ఆర్డినేటర్ దీపిక,రంగారెడ్డిజిల్లా యూత్ కో–ఆర్డినేటర్ శైలేష్‌లు ముఖ్యఅతిథిగా హాజరై పూలు, పండ్ల మొక్కలను నాటారు. అంతకుముందు ఉదయం 5గంటల నుండి సత్యసాయి మందిరంలో సాయిబాబా సంకీర్తనలను, భజన కార్యక్రమాలను నిర్వహించారు. అదేవిధంగా శ్రీసత్యసాయి బాబా సహస్ర నామార్చాన కార్యక్రమం అత్యంత వైభవంగా భక్తిశ్రద్ధలతో జరిపించారు. ఈకార్యక్రమంలో శ్రీసత్యసాయి సేవా సమితి కన్వీనర్ రమాగౌడ్, ఫౌండర్ గోపాలచారీ, సేవాదళ్ సభ్యులు వెంకటేశ్వర్లు, వెంకటస్వామి, దివాకర్‌రెడ్డి, సమితి యూత్ కో–ఆర్డినేటర్ విజయ్‌కుమార్, శివవంకర్, మాధవరెడ్డి, భాస్కర్, ప్రభాకర్, వికిల్, మహిళా సేవాదళ్ సభ్యులు ప్రభావతి, స్వరూప, సుమలత, మహిళా యూత్ కో–ఆర్డినేటర్ సాయి అభిజ్ఞ, శశిరేఖ, స్వప్న తదితరులు ఉన్నారు.

# కాగ్నానది బ్రిడ్జికి భారీ రంధ్రం..!

● ప్రారంభించిన రెండేళ్లకే బ్రిడ్జి పగుళ్లు..
● రూ.16 కోట్ల 80 లక్షలతో నిర్మించిన బ్రిడ్జి ప్రారంభించిన రెండేళ్లకే భారీ రంధ్రం పడింది ● కాంట్రాక్టర్ పై చర్యతీసుకోవాలి ● బీజేపీ మాజీ ఎంపీపీ బాలేశ్వర్ గుప్తాలి



యాలాల మేజర్ న్యూస్ :(జూలై 27) తాండూరు మహబూబ్ నగర్ జాతీయ రహదారి మార్గంలో తాండూరు కాగ్న బ్రిడ్జిపై గత ప్రభుత్వ హయాంలో నిర్మించిన ఈ వంతెన ప్రమాదకరంగా మారింది. కాగ్న నది బ్రిడ్జికి భారీ రంధ్రం ఏర్పడడంతో వాహనదారులకు అంతరాయం ఏర్పడింది. బీజేపీ యాలాల మాజీ ఎంపీపీ బాలేశ్వర్ గుప్తా మాట్లాడుతూ...కోట్లాది రూపాయలతో నిర్మించిన వంతెనలు వందేళ్లు ఉండాల్సినవి. ప్రారంభించిన రెండేళ్లకే భారీ రంధ్రం ఏర్పడింది మహబూబ్ నగర్ - తాండూరు అంతర్ జిల్లాను కలిపే రోడ్డు మార్గంలో కాగ్నా నదిపై రూ. 16 కోట్ల 80 లక్షలతో నిర్మించిన బ్రిడ్జి ప్రారంభించిన రెండేళ్లకే భారీ రంధ్రం పడింది ఈ బ్రిడ్జి పైనుండి ప్రతిరోజు వేలాది వాహనాలు తీవ్ర అంతరాయం ఏర్పడుతుంది. వందేళ్లు ఉండాల్సిన వంతెనలు ఇలా ప్రారంభించిన రెండేళ్లకే శిథిలావస్థ కు చేరడం పట్ల పలువురు కాంట్రాక్టర్ నాసిరకం పనులు చేపట్టడమే కారణం అంటున్నారు. నాసిరకం పనులు చేపట్టిన కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకొని వెంటనే కాగ్నా నది బ్రిడ్జికి మరమ్మత్తులు చేపట్టాలని సూచించారు,ఈ విషయంపై చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తున్నట్లు తెలిపారు,ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యవర్గం సభ్యులు సుదర్శన్ గౌడ్, పటేల్ విజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# బోడుప్పల్‌లో ఘనంగా బీరప్ప బోనాలు...





**మేడిపల్లి మేజర్ న్యూస్ జూలై 27**
బోడుప్పల్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని దేవేందర్ నగర్ కాలనీలో కురుమ సంఘం ఆద్వర్యంలో బీరప్ప బోనాలు ఆదివారం అంగరంగ వైభవంగా జరిగాయి. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడేలా మహిళలు బోనమెత్తి ఊరేగింపు నిర్వహించారు. బోనాల ఊరేగింపులో ఓగ్గు కళాకారులు డోలు వాయిద్యాల నడుమ శివసత్తుల పూనకాలు, పోతురాజుల విన్యాసాలు, యువకుల కేరింతలు చూపరులను ఎంతగానో ఆకట్టకున్నాయి. అనంతరం శ్రావణ మాసంలో కురుమ సంప్రదాయమైన పసరు పిల్లలను అమ్మవారికి సమర్పించారు.తెలంగాణలో సంప్రదాయాలకు పుట్టినిల్లన్నారు.పిల్లపాపలు చల్లగుం డాల ని మొక్కు లు తీర్చు కొం న్నా రు. బీరప్ప స్వామికి బ,ˊ కి_ శ్రద్ధలతో భక్తులు, ప్రజాప్రతినిధులు పూజలు నిర్వహించారు.కోరిన కోర్కెలు తీర్చాలని మొక్కులు సమర్పించుకున్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద కురుమ వాసూరి రాము కురుమ,సారి కురుమ సానికె శశికుమార్ కురుమ, కురుమ సంఘం అధ్యక్షుడు జెన్నె దర్మయ్య కురుమ, ప్రధాన కార్యదర్శి మరాటి మల్లేష్ కురుమ,వర్కింగ్ ప్రెసిడెంట్ మైల నర్సింహ్మ కురుమ,కాంగ్రెస్ యువ నాయకుడు జెన్నె రాజు కురుమ,బండ బీరప్ప కురుమ,జోగు మల్లయ్య కురుమ,బెల్లపూరి మధు కురుమ,మరాటి మత్స్యగిరి కురుమ,జోగు సుధాకర్ కురుమ,మాల్ల కృష్ణ కురుమ,బడికె సోములు కురుమ,వాసూరి యాదగిరి కురుమ,కాటం స్వామి కురుమ,నకిర్త సోములు కురుమ,సోమరాజ్ కురుమ,సానికె యాదగిరి కురుమ,కురుమ సంఘం సభ్యులు తదితరులు పాల్గోన్నారు.

# నాట్య ప్రపూర్ణ అవార్డు గెలుచుకున్న మోక్షధృతి




ఘట్ కేసర్, మేజర్ న్యూస్(జూలై, 27): కూచిపూడి నాట్యంలో అత్యంత ప్రతిభాపాటవాలు ప్రదర్శించిన కూచిపూడి నాట్య కళాకారిణి మోక్షధృతి నాట్య ప్రపూర్ణ ఆవార్డు గెలుచుకుని ప్రశంసలు అందుకుంది. ఘట్ కేసర్ మున్సిపాలిటీ ఎన్ ఎఫ్ సీ నగర్ కు చెందిన మోక్షధృతి నగరంలోని భారత్ వికాష్ పరిషత్ హాలులో ఆదివారం సూర్యచంద్ర కల్చరల్ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో నాట్య రవళి ఆవార్డ్సు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మోక్షధృతి కూచిపూడి నాట్యంలో ఆత్యంత ప్రతిభాపాటవాలు ప్రదర్శించి చూపరుల ప్రశంసలు అందుకుంది. ఆమే ప్రదర్శనకు ముగ్ధులైన నిర్వాహకులు నాట్య ప్రపూర్ణ ఆవార్డును ప్రకటించి అందజేశారు. ఈ సందర్భంగా సూర్యచంద్ర కల్చరల్ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు మోహన చంద్ర, డాక్టర్ రేణుక చేతుల మీదుగా అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు కూచిపూడి నాట్యంలో అన్ని మెళకువలు పాటించి అద్భుతంగా నాట్య ప్రదర్శన చేసినట్లు పేర్కొన్నారు. నాట్యంలో ఆత్యంత ప్రతిభాపాటవాలు ప్రదర్శించేవారికి ప్రాధాన్యతనిచ్చి తమ సంస్థ ప్రోత్స హిస్తున్నట్లు చెప్పారు. మోక్షధృతి భవిష్యత్ లో ఉన్నతమైన స్థానాలకు చేరుకుంటుందని పేర్కొన్నారు. మోక్షధృతి నాట్య గురువు ఝాన్సీరామ్ ను అభినందించారు.




ఈ కార్యక్రమంలో గోపు రమణారెడ్డి, శ్రీనివాస్ శర్మ, ప్రవర్షి శంకర్, నాట్య కళాకారులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం
## 27 ఏళ్ల తర్వాత అపూర్వ కలయిక



ఆత్మీయ సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు

**కొడంగల్, మేజర్ న్యూస్ (జూలై 27 ):** కొడంగల్ పట్టణంలోని శ్రీ బాలాజీ కేజీ ఉన్న పాఠశాలలో 1997-1998లో పదో తరగతి బ్యాచ్ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనాన్ని ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. ఎక్కడెక్కడో ఉద్యోగాల్లో స్థిరపడిన విద్యార్థులు 27 ఏళ్ల తర్వాత కలుసుకొని యోగ క్షేమాలను తెలుసుకున్నారు. అప్పటి మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులు వెంకటప్ప, రవీందర్, పద్మ, నిర్మల, షాహేదాబేగం, నర్సింగ్‌నాయక్‌లను సత్కరించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు క్రాంతికుమార్, శ్రీకాంత్, నాగరాజు, ప్రవీణ్‌కుమార్, చంద్రమోహన్, సంజీవ్, హేమలత, జయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటాలి
### జిల్లా ఎన్నికల కన్వీనర్ మాజీ ఎంపీపీ బాలేశ్వర్ గుప్తా



**యాలాల మేజర్ న్యూస్ :(జూలై 27)** వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తాచాటుతామని బీజేపీ ఎన్నికల జిల్లా కన్వీనర్ యాలాల్ మండల మాజీ ఎంపీపీ బాలేశ్వర్ గుప్తా అన్నారు.మండల పరిధిలోని బాలాజీ ఫంక్షన్ హాల్లో స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశానికి బాలేశ్వర్ గుప్తా ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ...మండలంలో ఎంపీటీసీ,జడ్పీటీసీ,ఎంపీపీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలని ప్రతి బీజేపీ కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు శివకుమార్,సుదర్శన్ గౌడ్, కాశీనాథ్,రమేష్ గౌడ్,దస్తప్ప తదితరులు పాల్గొన్నారు.

### నల్ల పోచమ్మ, ఎర్ర పోచమ్మ, మహంకాళి అమ్మవార్లకు
## బంగారు ముక్కు పుడకలు
### బహుకరించిన ఘట్‌కేసర్ సహకార సంఘం మాజీ డైరెక్టర్ బోయపల్లి సత్తిరెడ్డి



బంగారు ముక్కు పుడక బహుకరిస్తున్న బోయపల్లి సత్తిరెడ్డి.

**ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (జులై 27)** : పోచారం మున్సిపాలిటీ పరిధి అన్నోజిగూడ నల్ల పోచమ్మ, ఎర్ర పోచమ్మ, మహంకాళి అమ్మవార్లకు ఘట్‌కేసర్ సహకార సంఘం మాజీ డైరెక్టర్ బోయపల్లి సత్తిరెడ్డి తిరుమలత దంపతులు ఆలయ కమిటీ చైర్మన్ కె.ఎం.రెడ్డికి ఆదివారం మూడు బంగారు ముక్కు పుడకలు బహుకరించారు. అన్నోజిగూడలో నల్ల పోచమ్మ, ఎర్ర పోచమ్మ, మహంకాళి అమ్మవార్ల బోనాల పండుగ సందర్భంగా అమ్మవార్లకు బంగారు ముక్కు పుడకలు బహుకరించిన అనంతరం గ్రామ ప్రజలకు బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ గ్రామ దేవతలను భక్తి శ్రద్దలతో కొలిచినప్పుడే అమ్మవార్ల చల్లని చూపు అందరిపై ఉంటుందని, దీనితో అందరూ ఆయురారోగ్యాలతో సుఖ శాంతులతో అష్టశ్వరాలు కలుగుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ మాజీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి, ఆలయ కమిటీ డైరెక్టర్ జితేందర్ నాయక్, సూర్య ఫ్రెండ్ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు బోయపల్లి రాజేశ్వర్ రెడ్డి, నాయకులు రాధారం శ్రీశైలం, బిల్లా రాజేశ్వర్, రాజేందర్ రెడ్డి, రాజు, ప్రణత్ రెడ్డి, వార్షిత్, బోయపల్లి మాల్లారెడ్డి, మన్విక్, కుషాల్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ముదిరాజ్ సంఘం గ్రామ కమిటీల ఎన్నిక



కందుకూరు, మేజర్ న్యూస్ (జూలై 27): మండలంలోని ఆకుల మైలారం, మీర్ ఖాన్ పేట్, బేగరికంచ,బేగంపేట్,తిమ్మాపూర్ గ్రామాల ముదిరాజ్ సంఘం కమిటీలను ఆదివారం మండల ముదిరాజ్ మహా సభ అధ్యక్షులు పిట్టల పాండు ముదిరాజ్ ఆధ్వర్య ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఆకుల మైలారం గ్రామ అధ్యక్షులుగా భాషమోని. మల్లేష్ ముదిరాజ్,అనేమోని నరహరి ముదిరాజ్, యూత్ అధ్యక్షులు కోర్మీ శ్రీకాంత్ ముదిరాజ్, జనరల్ సెక్రటరీలు గా అనేమోని శ్రీనివాస్ ముదిరాజ్ లను ఎన్నుకున్నారు. బేగంపేట్ గ్రామ అధ్యక్షులు గా పల్లె శ్రీనివాస్ ముదిరాజ్, యూత్ అధ్యక్షులు ఆకుల రమేష్ ముదిరాజ్, జనరల్ సెక్రటరీలు గా పూలగాజుల నర్సింహా ముదిరాజ్, వైస్ ప్రెసిడెంట్ పూలగాజుల సుధాకర్ ముదిరాజ్, తిమ్మాపూర్ గ్రామ శాఖ అధ్యక్షులు గా సన్నీళ్ల వెంకటేష్ ముదిరాజ్, జనరల్ సెక్రటరీ గా అరిగే వీరాస్వామి ముదిరాజ్, వైస్ ప్రెసిడెంట్ గా అంబటి వెంకటేష్ ముదిరాజ్, యూత్ అధ్యక్షులుగా జక్కుల సాయి ముదిరాజ్, తిమ్మాచెరువు సంఘం అధ్యక్షులు గా అరిగే రాఘవేందర్ ముదిరాజ్,మిర్కాన్ పేట్ గ్రామ శాఖ అధ్యక్షులుగా కాకి రవీందర్ ముదిరాజ్, బ్యాగరి కంచ గ్రామ శాఖ అధ్యక్షులు గా డీల్లి సురేందర్ ముదిరాజ్, యూత్ అధ్యక్షులు గా డీల్లి మహేందర్ ముదిరాజ్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పండుగ సాయన్న, జై జ్యోతిరావు పూలే మహనీయుల ఆదర్శంగా తీసుకొని మన హక్కులను మనం సాధించుకుందామని,బీసీ డీ గ్రూప్ నుండి ఏ గ్రూపు వల్ల విద్యా ఉద్యోగ ఆర్థిక సామాజిక రాజకీయ రంగాలలో అత్యధిక జనాభా ఉన్న ముదిరాజులకు అన్యాయం జరుగుతుందని ముదిరాజ్ అందరూ ఐక్యమత్యంగా పోరాడి మన హక్కులను సాధించుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల జనరల్ సెక్రటరీలు కొర్వి సురేందర్ ముదిరాజ్, డీల్లి శ్రీధర్ ముదిరాజ్, యూత్ అధ్యక్షులు కాకి మధుసూదన్ ముదిరాజ్, మండల్ మత్స్య కార సంఘము అధ్యక్షులు పూలగాజుల లింగం ముదిరాజ్, మండల్ ఉపాధ్యక్షులు నల్లి సుదర్శన్ ముదిరాజ్, అనేమోని హరి కృష్ణ ముదిరాజ్ మండల్ కోశాధికారి సన్నీళ్ల వెంకటేష్ ముదిరాజ్, సోషల్ మీడియా అధ్యక్షులు సన్నీళ్ల సత్యనారాయణ ముదిరాజ్, ముదిరాజ్ సంఘము సీనియర్ నాయకులు పల్లె కేశవులు ముదిరాజ్, అనేమోని రాణా ప్రతాప్ ముదిరాజ్ పల్లె గోపాల్ ముదిరాజు కోర్మీ శంకర్ ముదిరాజ్, డీల్లి సురేష్ ముదిరాజ్ అనేమోని పవన్ ముదిరాజ్, సన్నీళ్ల శ్రీరాములు ముదిరాజ్, అంబటి అంజయ్య ముదిరాజ్,అరిగే శివ ముదిరాజ్, జక్కుల శ్రీనివాస్, రుక్కయ్య ముదిరాజ్,పూలగాజుల పాండు ముదిరాజ్,బుగ్గయ్య ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమాభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

## –జిల్లా అధ్యక్షులు రాజగోపాల్‌గౌడ్, మాజీ ఎమ్మెల్యే కె.ఎస్ రత్నం

చేవెళ్ల, మేజర్‌న్యూస్ (జూలై 27) ః ప్రధాని నరేంద్రమోడీ ప్రవేశపెట్టిన సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని బీజేపీ జిల్లా అధ్యక్షులు రాజగోపాల్‌గౌడ్, మాజీ ఎమ్మెల్యే కె.ఎస్ రత్నం అన్నారు. బీజేపీ మండల అధ్యక్షులు శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఆదివారం చేవెళ్ల మండలంలో స్థానిక సంస్థల ఎన్నికలపై సమావేశం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా హాజరైన జిల్లా అధ్యక్షులు రాజగోపాల్‌గౌడ్, మాజీ ఎమ్మెల్యే కె.ఎస్‌రత్నం మాట్లాడుతూ.... ప్రధాని నరేంద్రమోడీ 11ఏళ్ల పాలనలో చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని సూచించారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక సర్పంచ్‌లు, ఎంపీటీసీలు గెలిచేందుకు బీజేపీ కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ప్రభాకర్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి గుండన్నగారి వెంకట్‌రెడ్డి, జిల్లా కౌన్సిల్ మెంబర్ బొబ్బిలి కుమార్‌గౌడ్, జిల్లా కౌన్సిల్ మెంబర్ వాసుదేవ్‌కన్నా, మండల నాయకులు కృష్ణగౌడ్, రవీందర్‌రెడ్డి, జయశంకర్, మాణిక్‌రెడ్డి, దామోదర్‌రెడ్డి, మండల




ప్రధాన కార్యదర్శి ఉమాశంకర్‌రెడ్డి, బర్ల కృష్ణ, అభిలాష్‌బాబు, మహేందర్‌గౌడ్, తిరుపతిరెడ్డి, వెంకట్‌రాంరెడ్డి, ధనూష్‌రెడ్డి, కరుణాకర్‌రెడ్డి, అల్లి శ్రీశైలం, వెంకటేష్, సందీప్, కరుణాకర్, మధుకర్‌రెడ్డి, ప్రకాష్, హరీష్‌కుమార్, మాణిక్‌రెడ్డి, బూత్ అధ్యక్షులు, నాయకులు తదితరులు ఉన్నారు.

# అబ్దుల్ కలాం జీవితం భావితరాలకు ఆదర్శం

## భారతరత్న అబ్దుల్ కలాం వర్ధంతిలో నివాళులర్పించిన యూత్ కాంగ్రెస్ అసెంబ్లి అధ్యక్షులు, నాయకులు



కడ్తాల్, మేజర్‌న్యూస్ (జూలై 27): భారత రాష్ట్రపతిగా, శాస్త్రవేత్తగా భారతరత్న ఏపిజె అబ్దుల్ కలాం దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయమని యువజన కాంగ్రెస్ కల్వకుర్తి అసెంబ్లి అధ్యక్షులు గాదెమోని దళపతిగౌడ్ అన్నారు. భారతదేశ సార్వభౌమత్వాన్ని, దేశ అభివృద్ధికి ఎంతగానో కృషిచేసిన ఆయన జీవితం భావితరాలకు ఆదర్శమని దళపతిగౌడ్ కొనియాడారు. కడ్తాల్ మండలం బటర్‌ఫ్లైసిటిలో యువజన కాంగ్రెస్ కడ్తాల్ మండల అధ్యక్షులు బోసు రవి ఆధ్వర్యంలో భారత మాజీ రాష్ట్రపతి దివంగత ఏపిఏ అబ్దుల్ కలాం వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక నాయకులతో కలిసి కల్వకుర్తి అసెంబ్లీ అధ్యక్షులు దళపతిగౌడ్ హాజరై అబ్దుల్ కలాం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారత రాష్ట్రపతిగానే కాకుండ భారతీయ అంతరిక్షపరిశోధన సంస్థ (ఇస్రో), రక్షణ పరిశోధన అభివృద్ధి సంస్థల్లో శాస్త్రవేత్తగా విలువైన సేవలందించి భారతదేశపు మిస్సైల్ మ్యాన్‌గా అబ్దుల్ కలాం కీర్తి గడించినట్లు తెలిపారు. భారత ప్రోక్రాన్–2 అణుపరీక్షల్లో కీలకపాత్ర పోశించిన ఆయన బాలిస్టిక్ క్షిపణి, ప్రయోగ వాహన సాంకేతికతల అభివృద్ధికి పాటుపడ్డారని దళపతిగౌడ్ పేర్కొన్నారు. ఆయన అకాల మృతి దేశానికి తీరని లోటని, అబ్దుల్ కలాం స్ఫూర్తితో యువత ముందుకు సాగి దేశాభివృద్ధికి పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇర్విన్ ఆలయకమిటి చైర్మన్ పగుడాల వెంకటయ్య (ధర్మ) , కల్వకుర్తి యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఇమ్రాన్ బాబా, కడ్తాల్ మండల అధ్యక్షులు బోసు రవి, కడ్తాల్ పట్టణ అధ్యక్షులు భానుకిరణ్, యూత్ కాంగ్రెస్ నాయకులు రాజేందర్‌గౌడ్ పాల్గొన్నారు.

## తిరుమల నగర్ కాలనీలో తులసి వన మహోత్సవం

బాలాపూర్ మేజర్ న్యూస్(జులై 27):మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 16 డివిజన్ తిరుమల నగర్ కాలనీ హరిహర క్షేత్రం వద్ద ఆదివారం నాడు తులసి వనం మొక్కలు నాటడం జరిగింది. హరిత స్థానిక మాజీ కార్పొరేటర్ ఏనుగుల అనిల్ కుమార్ యాదవ్ మాజీ జిల్లెల్ గూడ ఎంపీటీసీ ఏనుగుల అనిత అనిల్ యాదవ్ మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ ఫారెస్ట్ అధికారి వెంకట్ సుధీర్ కాలనీవాసులు ఆలయ కమిటీ సభ్యులు తులసి వన మహోత్సవంలో కాలనీవాసులు వాసు ప్రసాద్, ఎన్ శివకుమార్, రమణ రాజు, కాశీనాథ్, రామకృష్ణ, ప్రభు లింగం, హేమ చలం, సత్యనారాయణ, కవిత మల్లిక, నాగలక్ష్మి, గౌరీశ్రీ శ్రీదేవి, తదితరులుపాల్గొన్నారు.



# నిరుద్యోగులు చిరు వ్యాపారాలపై మక్కువ పెంచుకోవాలి

## రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (జూలై 27) నిరుద్యోగులు చిరు వ్యాపారాలపై మక్కువ పెంచుకోవాలని రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాసరెడ్డి సూచించారు. ఆదివారం ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని విటాయిపల్లి గ్రామంలో ఆయన పూజలలో పాల్గొని మెస్ ను ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ నిరుద్యోగులు తమకు నచ్చిన వృత్తి ని ఎంచుకొని తక్కువ పెట్టుబడితో స్థాపించి అందులో రాణించి ఇతరులకు ఉద్యోగాలు అందించే స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. యువత ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురుచూస్తూ తమ సమయాన్ని వృధా చేసుకోవద్దని చెప్పారు. వ్యాపారాలలో నాణ్యత పాటించి ప్రజల మన్ననలను పొంది స్థిరపడాలని తెలిపారు. కార్యక్రమంలో ఏఎంసి మాజీ డైరెక్టర్ సురమల్ల సుభాష్, బిఆర్ఎస్ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, గుత్తి బాలస్వామి, కొమ్ము ప్రసాద్, శివకుమార్, సతీష్, సుమన్ నాయక్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# పహాడీ షరీఫ్‌లో ఘనంగా బోనాల ఉత్సవాలు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జూలై 27):జల్ పల్లి మున్సిపాలిటీ పహాడీ షరీఫ్ గ్రామంలో ఆదివారం బోనాల ఉత్సవాలు ఘనంగా జరిగాయి. శ్రావణ మాస బోనాల సందర్భంగా పహాడీ షరీఫ్ లో నిర్వహించిన బోనాల ఉత్సవాలలో మాజీ కౌన్సిలర్ పందెం కొండల్ యాదవ్ కుటుంబ సభ్యులు అమ్మవారికి బోనాలు సమర్పించి, మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా కొండల్ యాదవ్ మాట్లాడుతూ. ప్రతి సంవత్సరం పహాడి షరీఫ్ గ్రామంలో సాంస్కృతిక సాంప్రదాయాలకు ప్రతీకగా శ్రావణమాసం బోనాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. శ్రావణ మాసంలో నిర్వహించే బోనాలకు గ్రామంలోని ఆడపడుచులు ఉదయం నుంచి అమ్మవార్లకు బోనాలు సమర్పించి ప్రత్యేక మొక్కులు తీసుకుంటారని తెలిపారు. శ్రావణ మాసంలో పహాడీ షరీఫ్ గ్రామంలో నిర్వహించే బోనాలకు ఎంతో ప్రాముఖ్యత ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సూర్య కుమార్ గౌడ్, కుమార్, శంకర్ యాదవ్, ప్రశాంత్, వెంకటేష్ తదితరులు ఉన్నారు.

# అమ్మవారికి బోనాలు...జగతికి భాగ్యాలు

## జల్ పల్లి గ్రామంలో జరిగిన బోనాల ఉత్సవాలలో పాల్గొన్న దేప భాస్కర్ రెడ్డి



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జూలై 27):శ్రావణమాసంలో నిర్వహించే బోనాలకు ఎంతో ప్రాముఖ్యత ఉందని, అమ్మవారికి సమర్పించే బోనాలతో జగతికి భాగ్యాలు సమకూర్తాయని మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం జల్ పల్లి గ్రామంలో నిర్వహించిన బోనాల ఉత్సవాలలో దేప భాస్కర్ రెడ్డి పాల్గొని అమ్మవారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ. సృష్టికి మూలమైన శక్తి రూపంగా అమ్మవారు ఎన్నో రూపాలతో భక్తులకు దర్శనమిస్తుందని అన్నారు. ఆషాడ మాసం, శ్రావణ మాసంలో నిర్వహించే బోనాలకు తెలంగాణలో ఎంతో ప్రాముఖ్యత ఉందని ఆయన తెలిపారు. దుష్టసంహరణార్థం అమ్మవారు పలురూపాలలో అవతరణలు దాల్చి గ్రామ ప్రజలని, పాడి పంటలను కాపాడుతూ గ్రామ దేవతగా సాక్షాత్కరిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జల్ పల్లి మాజీ కౌన్సిలర్ బుడమల యాదగిరి, జల్ పల్లి కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ షేక్ జహంగీర్, మాజీ కౌన్సిలర్ కే లక్ష్మీనారాయణ, మన్న రవికుమార్, చింతకింది నవీన్ గౌడ్, యంజాల వినోద్, పందుల వెంకటేష్ గౌడ్, గోవర్ధన్ రెడ్డి, గుర్రం లక్ష్మారెడ్డి, కళ్యాణ్ యాదవ్, వంశీ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నాసిరకం పనులతో ప్రజాధనం వృధాతో పాటు ఎన్నో అనర్థాలు జరుగుతున్నాయి

## నాసిరకం పనులపై మండి పడ్డ కాంగ్రెస్ పార్టీ నేత శ్రీనివాస్ రెడ్డీ

**తాండూరు మేజర్ న్యూస్ :(జూలై 27)** తాండూరు నియోజకవర్గంలోని తాండూరు.. కొడంగల్ ప్రధాన రహదారిలో ఉన్న "కాగ్న "బ్రిడ్జి పై పెద్ద రంధ్రం ఏర్పడడం తో ప్రమాదలకు నిలయంగా మారింది. ఈ నేపత్యంలో ఆదివారం నాడు తాండూరు కు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత బుయ్యని శ్రీనివాస్ రెడ్డీ, పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి బ్రిడ్జి నీ సందర్శించి, తీరు తెన్నులు తెలుసుకున్నారు. ఈ సందర్బంగా బుయ్యని శ్రీనివాస్ రెడ్డీ మాట్లాడుతూ అంతర్ జిల్లాను కలిపే రోడ్ మార్గంలో కాగ్న నది పై దాదాపుగా పదహేరు కోట్ల 80లక్షల రూపాయలతో గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో బ్రిడ్జి నీ నాసిరకంగా నిర్మించారు అని, రెండేళ్లకే బ్రిడ్జి పై భారీ రంధ్రం ఏర్పడడం ఏమిటీ అని శ్రీనివాస్ రెడ్డీ మండి పడ్డారు. కమిషన్ల కోసం గత ప్రభుత్వంలో అర కోరగా చేసిన పనులు నాసిరకంగా ఉన్నాయి అని అన్నారు. వంతెన నిర్మాణంలో కనీస నాణ్యత ప్రమాణాలు కూడా పాటించ లేదు అని అన్నారు. వంతెన నిర్మాణం నాసిరకంగా ఉన్నదని, కాంక్రెట్. సిమెంట్. సరిగా లేకపోవడంతో ఎక్కడ బడితే అక్కడ గుంతలు, రంధ్రాలు. పడుతున్నాయి అని అన్నారు. ఈ బ్రిడ్జి పనులపై విచారణ జరుప వాల్సిన అవసరం


బ్రిడ్జి ప్రాంతాన్ని సందర్శించిన శ్రీనివాస్ రెడ్డీ

ఉన్నదని అన్నారు నాసిరకం పనులు ఎక్కడ జరిగిన అడ్డు కుంటాం అని శ్రీనివాస్ రెడ్డీ పేర్కొన్నారు. అలాగే తాండూరు.. పెద్దేముల్ రహదారిలో ఉన్న గజీపూర్, బుద్దారం, గ్రామాల దగ్గర ఉన్న బ్రిడ్జి లు కూడా నాసిరకంగా నిర్మించడం తో ఇనుప సీకులు పూర్తిగా బయటకు తెలడంతో తరచుగా ఎన్నో ప్రమాదాలు జరుగుతున్నాయి అని ఆయన అన్నారు. ప్రజా ధనాన్ని ఇంతగా దుర్వినియోగం చేయడం ఏమిటీ అని శ్రీనివాస్ రెడ్డీ ప్రశ్నించారు తాండూరు డి ఎస్ పి బాల కృష్ణ రెడ్డీ మాట్లాడుతూ బ్రిడ్జికి రంధ్రం పడడంతో ఎలాంటి ప్రమాదాలు జరుగకుండా తగిన చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు రెండు వైపులా బరికేడ్లు ఏర్పాటు చేసి చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో తాండూరు మార్కెట్ కమిటీ చెర్మన్ బాల్ రెడ్డీ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు బంటు వేణుగోపాల్, వికాస్ జ్యోషి, బాతుల నాగు, టీచర్ నర్సిరెడ్డి. తదితరులు ఉన్నారు.

# మేడ్చల్ జిల్లా బీసీ సంఘం అధ్యక్షుడిగా వేముల నాథంగౌడ్...

**● రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో**

**బీసీల వాటా 42% శాతం కేటాయించాలి**

**మేడిపల్లి మేజర్ న్యూస్ జూలై 27 :**
తెలంగాణ రాష్ట్ర బీసీ సంఘం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులుగా మాజీ ఎంపీటీసీ సభ్యులు వేముల కేశవనాదం గౌడ్ నియమితులయ్యారు. ఈ మేరకు ఆదివారం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ చేతుల మీదుగా నియమక పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా నాథం గౌడ్ మాట్లాడుతూ.. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో బీ సీల వాటా 42 శాతం తప్పక కల్పించాలని లేని పక్షంలో బీసీ ఉద్యమాలు తీవ్రతరమవుతాయని అన్నారు. ఆర్డినేన్స్ పేరుతో రాష్ట్ర ప్రభుత్వం డ్రామాలు చేస్తోందని ఆరోపించారు. "మీమేంతో మాకంతా వాటా" ప్రకటించాలని డిమాండ్ చేశారు. అనంతరం రాష్ట్ర, జిల్లా బీసీ సంఘం ప్రతినిధులు, మహిళ ప్రతినిధులు వేదికపై నాథం గౌడ్ను సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి. తెలంగాణ రాష్ట్ర బిసి మహిళా అధ్యక్షురాలు మని మంజరి, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బైరి రవి కృష్ణ. వర్కింగ్ ప్రెసిడెంట్ కుల్కచర్ల శ్రీనివాస్, బీసీ విద్యార్థి సంఘం కేంద్ర కమిటీ అధ్యక్షులు తాటికొండ విక్రమ్ గౌడ్. జాతీయ బిసి యువజన సంఘం అధ్యక్షులు కనకాల శ్యాం కుర్మ, తెలంగాణ యువజన సంఘం అధ్యక్షులు గూడురు భాస్కర్, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు మహేష్ యాదవ్. గ్రేటర్ హైదరాబాద్ బిసి అధ్యక్షురాలు సిద్ధాంతం



శ్యామల, బీసీ సంక్షే మ సంఘం రాష్ట్ర నాయకురాలు ఎరుకల శారద గౌడ్, మనిచర్ల లావణ్య తదితరులు పాల్గొన్నారు.

# జోరుగా వానలు.... రైతుల్లో ఉత్సాహం

**● ఖరీఫ్ పంటల సాగుకు**

**సిద్ధమవుతున్న మేడ్చల్ జిల్లా రైతులు**

**● వరి నాట్లతో కళకళలాడుతున్న పొలాలు**

**మేడ్చల్,మేజర్ న్యూస్ (జూలై 27):**
ఇటీవల కురుస్తున్న వర్షాలతో మేడ్చల్ జిల్లా రైతుల కలలకు ప్రాణం పోసినట్టైంది. వర్షాల కోసం ఎన్నాళ్లుగా ఎదురుచూస్తున్న రైతులు – ఇప్పుడు దుక్కి దున్ని పొలాలను సన్నద్ధం చేసుకుంటూ, నాట్లు వేస్తూ పంట సాగుకు జోరుగా సిద్ధమవుతు న్నారు. కొన్ని రోజులు వర్షం కురవకపోవడం వల్ల ఆందోళనకు లోనైన రైతుల ముఖాల్లో వానలు కురిసిన వేళ మళ్ళీ చిరునవ్వు కనిపిస్తోంది. మండలంలోని నూతనకల్, రాయలాపూర్, శ్రీరంగవరం, బండమాగారం, కొనాయిపల్లి, పూడూరు, రావల్కోల్, డబుల్పూర్, సైదానిగడ్డ, రాజబొల్లారం గ్రామాల్లో రైతులు విస్తృతంగా సాగు చేస్తున్నారు. ముఖ్యంగా వరి, మొక్కజొన్న, పత్తి, కందులు, కూరగాయలతో పాటు పండ్ల తోటల సాగు బాగా జరుగుతోంది.
చెరువులు నిండిపోవడం, బోర్లు నీరందించడం వలన సాగుకు అనుకూల వాతావరణం నెలకొంది.
డబుల్పూర్ సహకార సంఘం ద్వారా రైతులకు అవసరమైన వరి విత్తనాలు, ఎరువులు, యూరియా బస్తాలు అందుబాటులో ఉంచినట్టు సంఘం ఉద్యోగి



ప్రభుదేవా తెలిపారు.మండలంలో మొత్తం 25,500 ఎకరాల వ్యవసాయ భూమిలో,
- 18,900 ఎకరాల్లో వరి నాట్లు,
- 250 ఎకరాల్లో మొక్క పంటలు, కందులు,
- మిగతా 6,350 ఎకరాల్లో పండ్ల తోటలు, పశుగ్రాసాలు సాగు చేస్తున్నట్టు వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సహకార సంఘాల్లో ఎరువులు, విత్తనాలు అందు బాటులో ఉంచినట్టు మండల వ్యవసాయ అధికారి సుమీత తెలిపారు.





**ఘట్కేసర్, మేజర్ న్యూస్(జూలై, 27):** ఘట్కేసర్ మున్సిపాలిటీ కొండాపూర్లో ఆదివారం బోనాల పండుగ సందర్భంగా స్థానిక మాజీ కౌన్సిలర్ చందుపట్ల వెంకటరెడ్డి దంపతులు– కుటుంబ సభ్యులు అమ్మవార్లను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.

## దోమ మండల నూతన ఎస్ఐగా వసంత్

**దోమ, మేజర్ న్యూస్ (జులై 27)ః**
దోమ మండల నూతన ఎస్ఐ గాఆదివారం వసంత్ బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన ఆనంద్ కుమార్ వికారాబాద్ విఆర్కు బదిలీ అయ్యారు. తాండూరులో ఎస్ఐగా విధులు నిర్వహించిన వసంత్ దోమ మండలానికి బదిలీ అయ్యారు.




ఈ సందర్భంగా ఎస్ఐ వసంత్ మాట్లాడుతూ ఎల్లప్పుడూ ప్రజలకు అందు బాటులో ఉండి శాంతి భద్రతలకు విఘుతం కలగకుండా ఎల్లవేళలా కృషి చేస్తానని తెలిపారు.

## ప్రమాదం అంచున ప్రయాణం

**● ఆదా మరిస్తే అంతే సంగతి**

**● ప్రధాన రహదారి కల్వర్టు పక్కన రోడ్డు ధ్వంసం**



**దోమ, మేజర్న్యూస్ (జులై 2)ః**
దోమ మండల పరిధిలోని రాకొండ గేటు సమీపంలో ప్రమాదకరంగా గొయ్యి ఏర్పడింది దీంతో వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి నిత్యం ఈ రోడ్డుపై వందల వాహనాలు వెళుతుంటాయి ఈ సమయంలో ఏమవుతుంది అని ప్రయాణికులు వాహనదారులు ప్రాణాలను గుప్పిట్లో పెట్టుకుని ప్రయాణం చేస్తున్నారు. కావున అధికారులకు స్పందించి మరమ్మత్తులు చేకూర్చాలని పలు వాహనదారులు కోరుతున్నారు.

## తాండూరులో అన్నదానం చేసిన శుభప్రద్ పటేల్

## విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేసిన పటేల్



బుక్స్ పంపిణీ చేస్తున్న పటేల్

**తాండూరు మేజర్ న్యూస్(జూలై 26):** తెలంగాణ రాష్ట్ర మాజీ బిసి కమిషన్ మెంబర్ మరియు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నేత ఐన శుభప్రద్ పటేల్ ఆదివారం నాడు తాండూరులో వివిధ కార్యక్రమాలు చేపట్టారు. తన జన్మదినం సందర్భంగా ఇప్పటి మాదిరిగానే ఈసారి కూడా తాండూరులో తన జన్మదినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా పట్టణంలోని శ్రీ భావిగి బద్రేశ్వర స్వామి ఆలయంలో తన సతీమణి తో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తన జన్మదినోత్సవాన్ని పార్టీ కార్యకర్తలు, అభిమానుల మధ్య ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.అలాగే బీసీ బాలికల కళాశాల వసతి గృహంలో నోట్ బుక్స్ పంపిణీ చేసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన జన్మదిన కార్యక్రమానికి విచ్చేసిన ప్రతిఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బాను ప్రసాద్,శ్రీశైలం, లక్ష్మాచారి, సాయి మనోహర్,చందు పటేల్,రమేష్ గౌడ్, శ్రీధర్,బాలు యాదవ్, విజయ్, మహేష్,తదితరులు పాల్గొన్నారు.

# యువత రాజకీయాల్లో రానించాలి...




**• స్థానిక సంస్థల ఎన్నికల్లో మహిళలకు 50% రిజర్వేషన్ ఇవ్వాలి**
**• బోడుప్పల్లో 336వ వారం అంబేద్కర్‌కు జ్ఞానమాల**
**• అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు,నత్తి మైసయ్య**

**మేడిపల్లి మేజర్ న్యూస్ జూలై 27:** యువత రాజకీయాల్లో రానించాలని అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు,నత్తి మైసయ్య అన్నారు.బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్లో అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నత్తి మైసయ్య ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి 336వ ఆదివారం జ్ఞానమాల సమర్పణ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నత్తి మైసయ్య మాట్లాడుతూ ప్రపంచంలోనే అత్యధిక యువత కలిగిన దేశం మన భారతదేశం అని, యువశక్తి తలుచుకుంటే దేశం తలరాతనే మార్చగలరని,దేశ భవిష్యత్తును మార్చడానికి,నేటి స్వార్థపూరిత, అవినీతి రాజకీయాలను అంతమొందించేందుకు యువత రాజకీయాల్లోకి రావాలని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మేధావులు, యువకులు పోటీ చేసి పాందర్శకపరిపాలనందించినప్పుడే దేశ రూపరేఖలు మారుతాయని నత్తి మైసయ్య యువతకు పిలుపునిచ్చారు.అదేవిధంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగంలో చెప్పినట్లు రాజకీయాల్లో మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు తప్పనిసరిగా కల్పించాలని,అప్పుడే బడుగు బలహీన వర్గాలు అభివృద్ధి చెందుతాయని ఆ దిశగా ప్రభుత్వాలు కృషి చేయాలని నత్తి మైసయ్య అన్నారు.ఈ కార్యక్రమంలో భూ పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు బుగ్గ మైసయ్య,రాపోలు శ్రీరాములు, దుద్దేలరామ స్వామి ముదిరాజ్, గరుగుల యాకయ్య,శ్రీరాముల జ్ఞానేశ్వర్,యేసు రాజు,చిన్న దుర్గయ్య, చిల్లఅంజయ్య, సవరపు బయన్న,కొండయ్య,దిలీప్,నగేష్,శ్రీను,భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు దివంగత సూధిని జైపాల్‌రెడ్డి 6వ వర్ధంతి

**• ఉదయం 8గంటలకు మాడ్గులలో, 10గంటలకు హైద్రాబాద్ నెక్లెస్‌రోడ్డులో వర్ధంతి కార్యక్రమం**
**• సూధిని అభిమానులు, కాంగ్రెస్ శ్రేణులంతా తరలివచ్చి విజయవంతం చేయాలి : మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి**

**మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూలై 27):** విలువలతో కూడిన రాజకీయాలు సల్పి మాడ్గులకు జాతీయస్థాయిలో ప్రత్యేక గుర్తింపు తెచ్చిన ఉత్తమ పార్లమెంటేరియన్ అవార్డు గ్రహిత, కేంద్ర మాజీ మంత్రి దివంగత సూధిని జైపాల్‌రెడ్డి 6వ వర్ధంతి కార్యక్రమాన్ని సోమవారం ఉదయం 8గంటలకు మాడ్గుల మండలకేంద్రంలో నిర్వహించడం జరుగుతుందని మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఆమనగల్లు వ్యవసాయమార్కెట్‌కమిటి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి తెలిపారు. స్థానిక మండల పరిషత్ సమీపంలోని సూధిని విగ్రహం వద్ద నిర్వహించే వర్ధంతి కార్యక్రమానికి మండలంలోని అన్ని గ్రామాల కాంగ్రెస్, యువజన కాంగ్రెస్, ఎన్‌ఎస్‌యుఐ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, సూధిని అభిమానులంతా తరలివచ్చి విజయవంతం చేయాలని బికెఆర్ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాడ్గులలో దివంగత సూధినికి నివాళులనంతరం హైద్రాబాద్ నెక్లెస్ రోడ్డులోని జైపాల్‌రెడ్డి స్మృతిస్థల్ ఎదుట ఉదయం 10గంటలకు నిర్వహించే శ్రద్ధాంజలి కార్యక్రమానికి మాడ్గుల మండలం నుండి పార్టీ శ్రేణులు, సూధిని అభిమానులు తరలిరావాలని భట్టు కిషన్ రెడ్డి కోరారు. ఈ మేరకు సూధిని జైపాల్‌రెడ్డి వర్ధంతి కార్యక్రమ వివరాలను ఆదివారం ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.


సూధిని విగ్రహం ఎదుట సి.ఎం రేవంత్‌రెడ్డితో మండల కాంగ్రెస్ అధ్యక్షులు (ఫైల్ ఫోటో)

# పంట పోలాలను పాడు చేస్తున్న కోతులు

## లబోదిబో మంటున్న రైతులు

**పెద్దేముల్,మేజర్ న్యూస్ (జులై 27)ః** పెద్దేముల్ మండలంలో కోతులు చేతికి వచ్చిన పంటలను పాడు చేస్తున్నాయి.పెద్దేముల్ నుండి గాజీపూర్ వాగు వరకు సుమారు 100 వరకు కోతులు, వాటి పిల్లలు ఉన్నాయి. వాగుల చుట్టు పక్కల ఉన్న స్వీట్ ఖాన్( మొక్క జోన్న ), ఆరటి, తమాట తో పాటు పలు పంటలు చేతికి రావడంతో పంటలపై దాడులు చేసి పాడుచేస్తున్నాయి. సుమారు 100 కోతులు ఒకే పంటపై దాడులు చేస్తే కనీసం ఎకరా పోలం వరకు పాడయ్యే అవకాశాలున్నాయని పలు గ్రామాల రైతులు అంటున్నారు.

దీంతో రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారు. ఏమి చేయాల్లో, ఎవరికి చెప్పాలో ఆర్థం కావడం లేదని బుద్దారం, గాజీపూర్, బండపల్లితో పాటు పలు గ్రామాల రైతులు వాపోతున్నారు. ప్రస్తుతం స్వీట్ కాన్, టమాలచ అరటి పంటలు చేతికి వచ్చాయని రైతులు అంటున్నారు. లక్షల రుపాయలు పెట్టుబడులు పెట్టి పంటలను సాగుచేస్తే కోతులు పంటలపై దాడులు చేస్తే ఎవరికి చెప్పాలని అంటున్నారు. కోతులు పెద్దేముల్ మండలంలో పెద్ద ఎత్తున కనబడటం మొదటి సారని పలు గ్రామాల రైతులు అంటున్నారు. వాటి నివారణకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని పలు గ్రామాల రైతులు కోరుతున్నారు.


పెద్దేముల్ మండల గాజీపూర్ వంతెనపై గుంపులు గుంపులుగా ఉన్న కోతులు



స్వీట్ కాన్ మక్కజోన్నలను తీసుకోచ్చి పాడుచేస్తున్న కోతులు


వికారాబాద్ పట్టణంలోని విద్యానగర్‌లో నూతనంగా నిర్మించే పెద్దమ్మ తల్లి దేవాలయం నిర్మాణానికి భూమి పూజ చేసిన తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి, వికారాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్ వికారాబాద్ మేజర్‌న్యూస్ (జులై 27)ః

# భారీ వర్షాల వలన చెరువుల దగ్గరకు వెళ్ళరాదు : జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



**వికారాబాద్, మేజర్ న్యూస్ (జులై 27)ః** భారీ వర్షాల వలన ప్రజలు ఎవ్వరు కూడా ప్రాజెక్టులు, చెరువుల దగ్గరకు వెళ్ళరాదని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సూచించారు. ఆదివారం వికారాబాద్ జిల్లా సర్ఫాన్ పల్లి ప్రాజెక్టు ను జిల్లా కలెక్టర్ ఇరిగేషన్ అధికారులతో కలిసి పరిశీలించారు.. ప్రాజెక్టు యొక్క నీటి మట్టం, ఎన్ని ఫీట్ల లోతు ఉందని పూర్తి వివరాలు అడుగగా 0.25 కేపాసిటీ ఉందని, ప్రస్తుతం 0.18 కేపాసిటీ ఉందని, రెండు ఫీట్ల నీటి మట్టము పెరిగితే ప్రాజెక్టు నిండుతుందని తెలిపారు. ఎక్కడైనా లీకేజీ లు ఉన్నాయా, క్రింది భాగం వాటర్ ఫ్లో ఉండేలా చూడాలని అధికారులకు ఆదేశించారు.చుట్టూ పక్క గ్రామాల వారు ప్రాజెక్టు సమీపంలోకి రాకుండా జాగ్రత్త లు తీసుకోవాలని సూచించారు. కలెక్టర్‌తో ,ఇరిగేషన్ ఇఇ మధు సుధన్ రెడ్డి, నరేందర్, ఉన్నారు.

# శివాజీ విగ్రహంకై భూమి పూజ

**ముఖ్యఅతిథిగా అర్జున అవార్డు గ్రహీత వెదిరె రవికాంత్ రెడ్డి**



**కందుకూరు,మేజర్‌న్యూస్(జూలై 27):** మండలంలోని రాచులూరులో హిందూ సామ్రాజ్య స్థాపకుడు ఛత్రపతి శివాజీ మహరాజ్ విగ్రహ ప్రతిష్ఠాపనకు ఆదివారం భూమి పూజ నిర్వహించారు. కార్యక్రమంలో అర్జున్ అవార్డు గ్రహీత వెదిరె రవికాంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పెద్దలు, యువజనులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నరేంద్రమోది 124వ మన్‌కి బాత్ కార్యక్రమం...



**మణికొండ, మేజర్ న్యూస్ (జూలై 27)ః** ప్రధాన మంత్రి నరేంద్రమోది 124వ మన్‌కి బాత్ కార్యక్రమంలో భాగంగా ఆదివారం మణికొండ మున్సిపల్‌లోని బిజెపి పార్టీ కార్యాలయంలో మణికొండ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కొండకళ్ల నరేందర్‌రెడ్డి నాయకులతో కలిసి వీక్షించారు. ఈ సందర్భంగా మోది మాట్లా డుతూ ప్రతి భాద్యతగా దేశ పరిశుభ్రతను దృష్టిలో పెట్టుకొని స్వచ్ఛభారత్, స్వచ్ఛ సర్వేక్షన్‌లో భాగంగా ప్రతి ఒక్కరు తమ వంతు భాద్యతగా స్వచ్ఛతకు విలువనివ్వాలని అన్నారు. ఆగస్టు నెలలో రాఖిపౌర్ణమి, బాలగంగాధర్ తిలక్, కృష్ణాష్టమి పండుగలు వస్తున్నాయని వాటిని కలిసి మెలసి చేసుకొవాలని అన్నారు. ఆగస్టు 23వ తేది స్పెస్ డే గుర్తుచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మణికొండ మున్సిపల్ అధ్యక్షులు బి. రవికాంత్‌రెడ్డి, మణికొండ మున్సిపల్ జనరల్ సెక్రటరీ పి. శివరాంరెడ్డి, రాష్ట్ర ఎస్సి మోర్చా కమిటి మెంబర్ పాకనాటి సత్యనారాయణ, వైస్‌ప్రసిడెంట్ వెకంటాచారి, డి.రాజేశ్, సెక్రటరీ రేఖ ఆనంద్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# "మేడం మా కాలనీ వైపు ఒక్కసారి చూడండి..."

● కుంటలను తలపిస్తున్న రోడ్డులు - వ్యాధుల బారిన పడుతున్న కాలనీ వాసులు ● గతంలో పట్టించుకోని కౌన్సిలర్ వల్ల సమస్యలు మరింత జటిలం ● ఆవేదన వ్యక్తం చేస్తున్న తూముకుంట ఏడో వార్డు వాసులు





**శామీర్‌పేట, మేజర్ న్యూస్ (జూలై 27):** తూముకుంట పురపాలక సంఘం ఏడవ వార్డులో పలు కాలనీల రహదారులు ప్రస్తుతం కుంటలను తలపిస్తున్న దుస్థితిలో ఉన్నాయి. పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాల్సిన సమయంలో మున్సిపల్ అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

గత నాలుగైదు రోజులుగా కురుస్తున్న వర్షాలకు తూముకుంట మున్సిపాలిటీ పరిధిలోని ఆర్టీసీ కాలనీ, ముఖ్యంగా అయ్యప్ప ఆలయ వీధిలో రోడ్లపై పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి వాటిలో నీరు నిలిచిపోవడం వల్ల కాలనీవాసులు తీవ్ర అసౌకర్యాన్ని ఎదుర్కొంటున్నారు. రోడ్డుపై నీరు నిలిచిపోవడం వల్ల అత్యవసర సేవల వాహనాల రాకపోకలు సైతం ఇబ్బందికరంగా మారినట్టు స్థానికులు చెబుతున్నారు.

"మున్సిపల్ అధికారులకు ఎన్నిసార్లు తెలపినా ఎలాంటి స్పందన లేదు. గతంలో ఉన్న కౌన్సిలర్ పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో సమస్యలు మరింత పెరిగిపోయాయి. వంద రోజుల ప్రణాళికలో ఈ సమస్యలపై దృష్టి పెట్టకపోవడం బాధాకరం," అని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తద్వారా నీరు నిలిచిపోవడం వల్ల దోమలు, ఈగలు విపరీతంగా పెరిగి ఇళ్లలోకి వస్తుండటంతో జ్వరాలు, ఇతర వ్యాధుల భయం కలుగుతోందని వాపోతున్నారు.

# బోనమెత్తిన నూతనకల్ గ్రామం

● పోచమ్మ, ఎల్లమ్మతల్లులకు భక్తిశ్రద్ధలతో బోనాలు ● ఎల్లంపేట మున్సిపాలిటీ పరిధిలో ఘనంగా బోనాల పండుగ





**మేడ్చల్,మేజర్ న్యూస్ (జూలై 27):** అషాఢమాస బోనాల ఉత్సవం సందర్భంగా ఎల్లంపేట మున్సిపాలిటీ పరిధిలోని నూతనకల్ గ్రామంలో ఆదివారం బోనాల పండుగ ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని వివిధ కాలనీల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని, గ్రామ దేవతలైన పోచమ్మ, ఎల్లమ్మతల్లి, బొడ్రాయిలకు, జంగమయ్యకు భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించారు. సాయంత్రం బోనాలను ఊరేగింపుగా గ్రామ వీధుల్లో ప్రదర్శించి ఆలయాలకు తీసుకెళ్లి సమర్పించారు. ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహించగా, ఒడి బియ్యం, దూప, దీప, నైవేద్యాలతో అమ్మవారిని ఆరాధించారు. మొక్కులు తీర్చుకుంటూ, అమ్మవారి దర్శనంతో తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ముదిరాజ్ సంఘంలో సభ్యత్వం కల్పించాలి



**కొడంగల్, మేజర్‌న్యూస్ (జూలై 27):** ముదిరాజ్ సంఘంలో సభ్యత్వం కల్పించాలని కొడంగల్ నియోజకవర్గ పరిధిలోని హస్నాబాద్ గ్రామ ముదిరాజ్ సోదరులు కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 40 సంవత్సరాలుగా గ్రామంలో ఉన్న 36 మంది ముదిరాజ్‌లు మాత్రమే చేపల సంఘంలో పెత్తనం చెలాయిస్తున్నారని ఆరోపించారు. ముదిరాజ్ సంఘంలో తమకు సభ్యత్వం కల్పించాలని ఆదివారం కొడంగల్‌లో సీఎం రేవంత్‌రెడ్డి నివాసంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నందారం ప్రశాంత్, టీపీసీసీ సభ్యుడు ఎండీ.యూసుఫ్, కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి మల్లేశం, గ్రామ కమిటీ అధ్యక్షుడు టి.భీములును కలిశారు. ఈ విషయంపై త్వరలోనే సీఎం రేవంత్‌రెడ్డితో చర్చించి కొత్త సంఘం ఏర్పాటుకు కృషి చేస్తామని వారు తెలిపారు.

# త్వరలోనే రేషన్ కార్డుల పంపిణీ...

## టిపిసిసి ప్రధాన కార్యదర్శి పీసరి మహిపాల్ రెడ్డి



**శామీర్ పేట,మేజర్ న్యూస్(జులై 27):** గత ప్రభుత్వ మొండి వైఖరి వల్ల రాష్ట్రంలో ఎంతో కాలంగా కొత్త రేషన్ కార్డుల పంపిణీ కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారని, సీఎం రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన అనంతరం 7 లక్షలకు పైగా కొత్త రేషన్ కార్డులు ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అందజేస్తుందని టి పి సి సి ప్రధాన కార్యదర్శి పీసరి మహిపాల్ రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ సందర్భంగా మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ.....

గత ప్రభుత్వం మొండివైఖరి వల్ల గత పది సంవత్సరములుగా ప్రజలు ఎదురుచూస్తున్న కొత్త రేషన్ కార్డుల పంపిణీ ప్రజా నాయకుడు రేవంత్ రెడ్డి ప్రారంభించడంతో పేదలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికీ ఉన్న కార్డులో కుటుంబ సభ్యులను జోడించడం లాంటి పనులు నిరంతర ప్రక్రియ అని,రేషన్ కార్డు పై ప్రతి ఒక్కరికి సన్నబియ్యం అందించడంపై పేదలు హర్షం వ్యక్తం చేస్తున్నారు అని అన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల పనులకు భూమి పూజ

● ప్రొసీడింగ్ అందజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు పట్లోళ్ల రాఘవేందర్ రెడ్డి



**దోమ, మేజర్‌న్యూస్ (జులై 27):** దోమ మండల పరిధిలోని పోతిరెడ్డిపల్లి గ్రామంలో పరిగి ఎమ్మెల్యే టి. రామ్మోహన్ రెడ్డి కృషి వల్ల మహాలక్ష్మి ఇండ్ల ప్రొసీడింగ్ ఇస్తూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని భూమి పూజచేసిన మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పట్లోళ్ల రాఘవేందర్ రెడ్డి ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సురేందర్ రెడ్డి,కావాలి గోవర్ధన్, సున్నల కృష్ణ, భాభ్య, సుర్కవెంకటేష్,శంకర్,సుర్కమలయ్య, సుర్క రాఘవులు, గ్రామ నాయకులు తదితరులు పాలుగోన్నారు.

# కలాంకు మాజీ ఎంపీపీ వైయస్సార్ నివాళి



**ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(జూలై, 27):** ఘట్‌కేసర్ మున్సిపాలిటీ ఔషపూర్ గ్రామంలో ఆదివారం ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతి సందర్భంగా మండల ప్రజా పరిషత్ మాజీ అధ్యక్షుడు ఏనుగు సుదర్శన్ రెడ్డి స్థానిక నాయకులు, యువకులతో కలిసి కలాం విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ప్రతి యువకుడు కలాం కలలు నెరవేర్చే దిశగా అడుగులు వేయాలని వైయస్సార్ సూచించారు. కార్యక్రమంలో ఏనుగు మచ్చేందర్ రెడ్డి, చీమల భాను యాదవ్, కొలిచెలిమి సత్యనారాయణ, ఉదారి కృష్ణ యాదవ్, ఏనుగు లక్ష్మారెడ్డి, ముద్దం లక్ష్మణ్ యాదవ్, ఏనుగు సదానంద రెడ్డి, చిలకమారి మహేష్, పెద్దోళ్ల సాయిలు, ఏనుగు రఘురాం రెడ్డి, కాసుల వెంకటేష్ గౌడ్ పాల్గొన్నారు.

# ఎంఎంసిలో బిజెపి ప్రధాన కార్యదర్శులుగా ఎన్నిక

## సెక్టర్ 1, సెక్టార్ 2 ఇంద్రావత్ రవి నాయక్,ధ్యాసని తిరుపతి రెడ్డి




బాలాపూర్ మేజర్ న్యూస్(జులై 27):మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రధాన కార్యదర్శులుగా ఇంద్రావత్ రవి నాయక్, ధ్యాసాని తిరుపతిరెడ్డి లు ఎన్నికయ్యారు. మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్లో భారతీయ జనతా పార్టీ సెక్టర్ 1, సెక్టార్ 2 ప్రధాన కార్యదర్శులుగా ఇంద్రావత్ రవి నాయక్, ధ్యాసని తిరుపతిరెడ్డి లు జిల్లా అధ్యక్షుల తోపాటు పలువురు నేతలతో కలిసి వారి చేతుల మీద నియమక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా సెక్టర్లిద్దరూ మాట్లాడుతూ...తమను పార్టీ జనరల్ సెక్రటర్లీ గా ఎన్నుకున్న, భారతీయ జనతా పార్టీ చీఫ్ ఎన్ రామచంద్ర రావు కి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ కి మహేశ్వరం నియోజకవర్గ కాంటెస్ట్ ఎమ్మెల్యే అందెల శ్రీరాములు యాదవ్ కి రాష్ట్ర జిల్లా అతిరథ మహా నాయకులకి మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు పసునూరి బిక్షపతి చారి,తులసి ముఖేష ముదిరాజ లకి పార్టీ నాయకులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. మాపై పార్టీ నమ్మకంతో ఎం.ఎం.సి లో బిజెపి పార్టీ బలోపేతం కోసం పార్టీ అభివృద్ధికే మా వంతు కృషి చేస్తామన్నారు. మాకు సహకరించిన పార్టీలోని అందరి నాయకులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# ప్రపంచ హెపటైటిస్ దినోత్సవం జులై 28

## డా. శరత్ పుట్ట, (కన్సల్టెంట్, హెపటాలజీ విభాగాధిపతి, అపోలో హాస్పిటల్స్ జూబిలీ హిల్స్)



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: కాలేయం మన శరీరంలోని కీలక అవయవాల్లో ఒకటి. విటమిన్లను నిల్వచేసి, శరీరంలో నిష్పదన ప్రక్రియలను జఠరాగ్ని వలన సజీవంగా చేసే శక్తి కేంద్రం ఇది. అంతేగాక విరాళం నుంచి మురికిని వడగట్టి శుద్ధి చేయడం వంటి అనేక క్రియలతో కూడిన అవయవం. అయితే ఈ కాలేయాన్ని ప్రభావితం చేసే వ్యాధుల్లో హెపటైటిస్ ప్రధానమైనది.దీన్ని "కాలేయం యొక్క వాపు" అని నిర్వచించవచ్చు.దీన్ని జ్ఞాపకంగా ఉంచుతూ, నోబెల్ విజేత అయిన డాక్టర్ బారూచ్ బ్లుంబర్గ్ పుట్టినరోజైన జూలై 28న ప్రతి సంవత్సరం ప్రపంచవ్యాప్తంగా"ప్రపంచ హెపటైటిస్ దినోత్సవం" జరుపుకుంటారు. ఎలా గుర్తించాలి? అలసటగా అనిపిస్తుంది. తరచూ వాంతులు, జ్వరం వస్తుంది. వారం తరువాత లక్షణాలు బయటపడతాయి. కళ్ళు, మూత్రం, చెమట పసుపు రంగులోకి మారతాయి.సాధారణంగా ప్రతి మిలియన్ జనాభాలో 1 నుండి 1.5 మిల్లియన్లకు ఉంటుంది. ప్రపంచ జనాభాలో 30% మంది హెపటైటిస్‌కు గురవుతారు. రక్త,మూత్ర, అల్ట్రాసౌండ్ స్కానింగ్ ద్వారా వైద్యులు వ్యాధిని గుర్తించి చికిత్స ప్రారంభిస్తారు.నివారణ అవసరం!మానవ శరీరంలో హెపటైటిస్-బి ఉన్న వ్యక్తుల రక్తం, శారీరక సంబంధాల ద్వారా ఇతరులకు ఈ వైరస్ సంక్రమించడంతోపాటు ప్రమాదకరంగా మారుతుంది. అందుకే అణిచివేయడానికి పెద్దస్థాయిలో ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు, ఉచిత రక్తపరీక్షలు, బ్లడ్ బ్యాంకులు, న్యూమోక్లీ ఆంథిజెన్ వంటి టెస్టులు ద్వారా హెపటైటిస్‌ను సమర్థంగా నియంత్రించవచ్చు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. అంతేకాకుండా ప్రసవ సమయంలో తల్లికి హెపటైటిస్- బి ఉంటే, శిశువుకు కూడా వైరస్ సోకే అవకాశం ఉంటుంది. అందుకే శిశువుని జననానంతరం 24 గంటల లోపు వ్యాక్సినేషన్ చేయాల్సి ఉంటుంది. హెపటైటిస్ వైరస్ వల్ల కాలేయం క్యాన్సర్‌కు దారితీసే ప్రమాదం ఉంది. అందుకే... హెపటైటిస్ నివారణ చాలా ముఖ్యం! రక్తదానం సమయంలో రక్త పరీక్షలు తప్పనిసరిగా చేయాలి.వైద్య సిబ్బంది శుభ్రత పాటించాలి. పిల్లలకు హెల్త్ కార్డులు ఇవ్వాలి. హెపటైటిస్-బి వ్యాక్సినేషన్ తప్పనిసరి చేయాలి.వ్యాక్సినేషన్ మరవద్దు: హెపటైటిస్ నివారణకు టీకాలే ప్రధాన ఆయుధం. వీటిలో హెపటైటిస్ బి టీకా,రక్త నిమిషక వ్యాధుల నివారణకు తల్లిదండ్రులు ముందుగా జాగ్రత్తలు తీసుకోవాలి. హెల్త్ చెకప్‌లు, వ్యాక్సినేషన్ డ్రైవ్‌లు, దాతల రక్తం పరీక్షించడం వంటి చర్యలు సమర్థవంతంగా అమలు చేయాలి.హెపటైటిస్-బి: ఇది చాల వరకూ లక్షణాలు కనిపించని ప్రమాదకర వైరస్. ఒక రకంగా "నిశ్శబ్ద ఘాతకుడిగా" భావించవచ్చు.ప్రపంచవ్యాప్తంగా 50 నుండి 100 కోట్ల మందికి ఈ వైరస్ సంక్రమించిందని అంచనా. అయితే దీన్ని నివారించడానికి టీకా (వ్యాక్సిన్) అందుబాటులో ఉంది. ఈ వ్యాధి కాలేయాన్ని తీవ్రమైనంగా ప్రభావితం చేస్తుంది. దీర్ఘకాలంగా వ్యాధి ఉన్నవారికి కాలేయ క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఎక్కువ. ముఖ్యంగా భారత్ వంటి అభివృద్ధి చెందుతున్న దేశాలలో ఇది పెద్ద సమస్యగా మారింది. ఎలా వ్యాపిస్తుంది?రక్త మార్పిడి,ఉమ్మడి సూదులు, షేవింగ్ బ్లేడ్లు, దంత చికిత్సలు, శారీరక సంబంధాల ద్వారా వ్యాపించవచ్చు. పుట్టిన వెంటనే బిడ్డలకు తల్లుల ద్వారా సంక్రమించే అవకాశం ఉంటుంది.హెపటైటిస్-బి నిర్ధారణ ఎలా?: (హెపటైటిస్ బి సర్ఫేస్ యాంటిజెన్) పరీక్ష ద్వారా, అవసరమైతే 6%-%12 నెలల వ్యవధిలో మరల పరీక్ష చేయాలి.రక్త పరీక్షలు, కాలేయ సంబంధిత పరీక్షలు చేయాలి.**వ్యాధిని నిర్ధారించిన తర్వాత?: టీకా తీసుకోవాలి...** వైద్యుడి సూచన మేరకు వ్యాధి తీవ్రతను అంచనా వేసి చికిత్స తీసుకోవాలి.కాలేయ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి., హెపటైటిస్ నివారణ మార్గాలు: చిన్నపిల్లలకు తల్లిదండ్రులు బలవంతంగా వ్యాక్సిన్ వేయించాలి. అప్రూవ్డ్ బ్లడ్ బ్యాంకుల నుంచే రక్తాన్ని వినియోగించాలి. ఇంజెక్షన్లు, టాటూ, డెంటల్ ట్రీట్మెంట్స్ వంటి ప్రక్రియల్లో సురక్షిత సాధనాలు వాడాలి.

హెపటైటిస్-సి: హెపటైటిస్-సి పూర్తిగా నశింపజేసే వ్యాధి కాదు కానీ దీర్ఘకాలంగా నిఘా అవసరం. ఇది ప్రధానంగా రక్త మార్పిడి ద్వారా వ్యాపిస్తుంది. పాతకాలంలో నిర్వహించిన రక్త మార్పిడి, అశుభ్ర సూదులు, మరియు టాటూ నకలు వంటి చర్యల వలన విస్తరిస్తుంది. 70-80% మందిలో ఇది దీర్ఘకాలిక ఇన్ఫెక్షన్‌గా మారుతుంది, దీర్ఘకాలిక ఇన్ఫెక్షన్‌తో కాలేయం నెమ్మదిగా దెబ్బతింటుంది. ప్రస్తుతం వ్యాక్సిన్ లేదు, కానీ చికిత్స అందుబాటులో ఉంది.హెపటైటిస్ సంబంధిత వ్యాధులపై సమగ్ర అవగాహన ప్రజల్లో ఉండటం చాలా అవసరం. ప్రాథమిక నిఘా, పరీక్షలు టీకాల ద్వారా మన ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు.అవశేషాలు...దీర్ఘకాలిక హెపటైటిస్-బి ఇన్ఫెక్షన్ ఉన్న వారిలో ప్రతి 10-15 మందిలో ఒకరికి కాలేయ క్యాన్సర్, రక్తనాళాల సంబంధిత సమస్యలు వచ్చే అవకాశముంటుంది. ప్రధానంగా రక్త మార్పిడి ద్వారా సంక్రమించే వైరస్. బలహీనమైన రోగనిరోధక శక్తి ఉన్నవారికి ఇది తీవ్రమవుతుంది. హెపటైటిస్-బి వల్ల వచ్చే లక్షణాలు: అలసట, జ్వరాలు, కడుపు నొప్పి, ఆకలి తగ్గడం,మూత్రం ముదురు రంగులో ఉండడం, కళ్లలో పసుపు తేవడం, నొప్పులు మొదలైనవి. అయితే చాలా సందర్భాల్లో ఇది లక్షణాలు చూపించకపోవచ్చు. దాదాపు 50% మంది తమకు ఈ వైరస్ ఉన్న విషయం తెలియదు. అందుకే హెపటైటిస్ వైద్య పరీక్షలు చేయించుకోవడం ముఖ్యం. ప్రతి ఒక్కరూ హెపటైటిస్ బి వ్యాక్సిన్ తీసుకోవాలి. ప్రస్తుతం ఈ వ్యాక్సిన్‌ను బాల్యం లోపు మూడు డోసులుగా అందిస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా హెపటైటిస్ వ్యాక్సిన్‌ను ఉచితంగా అందిస్తుంది. వైరస్ ఉదయించే ముందు వ్యాధి లక్షణాలు ఉంటాయి. డోసులు: 1, 4, 6 నెలల వ్యత్యాసంలో ఉంటాయి. ఒకసారి వ్యాక్సిన్ తీసుకుంటే, దాదాపు 50-60% మందిలో వైరస్ బలహీనమవుతుంది. అయితే, ఇతర 2,3 డోసుల వల్ల 75-80% మందికి పూర్తిగా రోగనిరోధక శక్తి కలుగుతుంది. వ్యాక్సిన్ వలన తీవ్రమైన సైడ్ఇఫెక్ట్స్ లేవు. ప్రస్తుతం మార్కెట్‌లో అందుబాటులో ఉన్న టీకాలు: 'ఇంజెక్టిబుల్ వాక్సిన్', కొన్ని 'రికాంబినెంట్ మాడ్యూల్స్'. ఇవి సురక్షితమైనవే. డాక్టర్ల సూచనల మేరకు తీసుకోవాలి. టీకా తీసుకోవడం ద్వారా కాలేయ సంబంధిత వ్యాధులను నివారించవచ్చు.హెపటైటిస్ బి, సి, ఈ రెండింటికీ ప్రత్యేక వ్యత్యాసం ఉంది.హెపటైటిస్ బి: శుక్రాణుపోటు, రక్త మార్పిడి, క్షతగాత్ర సంబంధిత వ్యాధుల ద్వారా వ్యాపిస్తుంది. వైరస్ శరీరంలో ప్రవేశించి కాలేయాన్ని ప్రభావితం చేస్తుంది. హెపటైటిస్ సి: ఇది ప్రధానంగా రక్త మార్పిడి ద్వారా వ్యాపిస్తుంది. చాలా సందర్భాల్లో దీని లక్షణాలు కనిపించవు. దీర్ఘకాలంలో ఇది కాలేయ క్యాన్సర్‌కు దారితీస్తుంది. ఇది 20-30 సంవత్సరాల తర్వాత కాలేయాన్ని పూర్తిగా దెబ్బతీస్తుంది. హెపటైటిస్ సి కి వ్యాక్సిన్ లేదు కానీ చికిత్స మాత్రం ఉంది. ప్రతి ఒక్కరూ హెల్త్ చెకప్ చేయించుకోవాలి. కాలేయ ఆరోగ్యాన్ని నిర్ధారించుకోవాలి. వ్యాధుల నివారణకు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి. వ్యాధి నిర్ధారణ పరీక్షలు తప్పనిసరిగా చేయించుకోవాలి.

## డాక్టర్ జి రాంచందర్ రావు స్మారక ఉపన్యాసం

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : ప్రముఖ వైద్యుడు, ఫీవర్ హాస్పిటల్ మాజీ సూపరింటెండెంట్, , డాక్టర్ జి. రాంచందర్ రావు స్మారక ప్రసంగం ఆదివారం గ్లోబల్ హోమియోపతి ఫౌండేషన్,ఇండియాతో కలిసి హిమాయత్‌నగర్ ,హెచ్.ఎం.ఎ.టీ లోని జూపల్లి బాలమ్మ ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి సంస్థ అధ్యక్షులు డా.కె.గోపాలకృష్ణ అధ్యక్షత వహించి స్వాగతం పలకగా, ప్రధాన కార్యదర్శి డా.జి.దుర్గాప్రసాద్‌రావు హెచ్.ఎం.ఎ.టీ వైద్య సేవలు , ఇతర కార్యకలాపాలను వివరించారు.ఈ సందర్భంగా సీనియర్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్, ఏఐజీ హాస్పిటల్ చీఫ్ హెపటాలజిస్ట్ డాక్టర్ పి.నాగరాజారావు (డాక్టర్ పి.ఎన్. రావు) హెపటైటిస్ డయాగ్నోసిస్ %c% మేనేజ్‌మెంట్‌పై మాట్లాడారు. అనంతరం సీనియర్ హోమియోపతి ప్రొఫెసర్ డా. %r%. ప్రవీణ్ కుమార్ హోమియోపతితో విజయవంతంగా చికిత్స చేసిన హెపటైటిస్ కేసును సమర్పించారు. జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకుని హెచ్.ఎమ్.ఎ.టీ మరియు డా.ఎస్.ప్రవీణ్ కుమార్ నేతృత్వంలోని జీ .హెచ్.ఎఫ్ ,ఇండియా సహకారంతో 65గురు హోమియో వైద్యులను ముఖ్య అతిథి , తెలంగాణ లోకాయుక్త జస్టిస్ ఎ. రాజశేఖర్ రెడ్డి మరియు గౌరవ అతిథి డా. శాసనకోట అవులప్ప చేతుల మీదుగా డా.బి.సి.రాయ్ అవార్డులతో సత్కరించారు. డాక్టర్ వేణుగోపాల్ గౌరి, క్లినికల్ డైరెక్టర్, ఐ సి ఆర్ హెచ్ (హెచ్ఎమ్ఎటి) ప్రొసీడింగ్‌లతో మరియు ఆర్గనైజింగ్ సెక్రటరీ, హెచ్ఎమ్ఏటి డా.ఆర్.గౌతమ్ రాళ్లబండి కృతజ్ఞతలు తెలుపుతూ కార్యక్రమం ముగిసింది. డాక్టర్ జి.రాంచందర్ రావు స్మారక ప్రసంగానికి స్పాన్సర్ అయిన డా.జి.ఆర్. మోహన్ కుటుంబ సభ్యులు డాక్టర్ పద్మజా మోహన్, హెచ్.ఎమ్.ఎ.టి పాలక మండలి సభ్యులు, హోమియో ప్రాక్టీషనర్లు, మెడికోలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## అట్టహాసంగా ఆర్.ఆర్. జ్యువెలర్స్ స్టోర్ ప్రారంభం

**- పాత నగలను రీ డిజైన్ చేసే ఏకైక జ్యువెలర్స్ స్టోర్...**



అమీర్ పేట,మేజర్ న్యూస్: మన్నికైన నాణ్యత గల ఆభరణాల సంస్థ ఆర్.ఆర్. జ్యువెలర్స్ నగరం,లో తమ నూతన లగ్జరీ జ్యువెలరీ గోల్డ్, డైమండ్ మరియు సిల్వర్ స్టోర్ ప్రారంభించారు.ఈ స్టోర్ ను ప్రముఖ యాంకర్ సుమ కనకాల,ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యువతులు అందంగా కనిపించేందుకు ఈ జ్యువెలరీ ఎంత ఉపయోగకరంగా ఉంటుంది.ఈ షోరూం లో మంచి జ్యువెలరీ కలెక్షన్లు ఉన్నాయన్నారు.ఇప్పుడు మీ అమ్మనాటి పాత ఆభరణాలను కొత్త డిజైన్స్ తో తయారు చేస్తారు.అలాగే పాత ఆభరణాలను మీ బట్టలు, సారీ, బ్లౌజ్ పై కూడా డిజైన్ ను చేస్తారు.నేను కూడా మా అమ్మమ్మ నగలను మార్చుకున్నాను.ఆర్.ఆర్. జ్యువెలర్స్ స్టోర్ ప్రారంభం సందర్భంగా జులై 27 నుండి ఆగస్టు 10 వరకు అద్భుతమైన ఆఫర్లను మీకు కోసం తీసుకువచ్చిందన్నారు.కొండాపూర్ లో ప్రారంభమైన ఈ స్టోర్ గొప్ప ప్రారంభ ఆఫర్లతో సహ దాని విస్తృత సేకరణలతో మిమ్మల్ని ఆనందింపచేస్తుందన్నారు.50,000 విలువైన గోల్డ్ ఆభరణాలను కొనుగోలు పై 100 ఎం.జి గోల్డ్ కాయిన్, ప్రతి 50,000 వేల వెండి ఆభరణాలు కొనుగోలు పై రూ 100 ఎం.జి గోల్డ్ కాయిన్ ఉచితంగా పొందవచ్చని అన్నారు.అనంతరం నిర్వాహకులు మాట్లాడుతూ అతి తక్కువ కాలంలోనే ప్రజల మన్నలు పొందిన ఏకైక జ్యువెలరీ స్టోర్.మా వద్ద అన్ని ఆభరణాలు హాల్మార్క్ కల్గినవి మీ పాత ఆభరణాలను మీ కొత్త డిజైన్ తో మీ అందించడం మా ప్రత్యేకత,మా దగ్గర అని రకాల వెండి ఆభరణాలను దొరుకుతాయన్నారు.



షేక్ పేట డివిజన్ సీతానగర్ కాలనీ ఎల్లమ్మ దేవాలయం వద్ద రాకేష్ బాబు, రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన ఫలారం బండి ఊరేగింపు కార్యక్రమానికి హాజరయ్యి ప్రత్యేక పూజలు నిర్వహించిన బీఆర్ఎస్ నాయకులు మాగంటి వజ్రనాథ్.

**జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్**